RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 27 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మే, 12 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# ఇక తగ్గేదే లేదు!



## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తుల అవసరం లేదు

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ట్రంప్‌కు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ..

న్యూఢిల్లీ, మే 11: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించుకునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించా యి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండబద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకుమించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడతామని ప్రధాని మోదీ చె ప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే.. భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే.. భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి సిద్ధంగాఉన్నాం:మంత్రి పొన్నం



హైదరాబాద్,మే 11: బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధా ని సమక్షంలోనైనా ని వృత్తి చేయడానికి సిద్ధం గా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడు దల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పొలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకం గా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జారండ్ లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయం గా భూస్థాపితం చేశారని ఆరోపిం చారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## ఈఏపీసెట్ పలితాలు


### విడుదల చేసిన సీయం రేవంత్



హైదరాబాద్,మే 11:ఈఏపీసెట్ పలితాలు విడుదలయ్యాయి. నేడుఉదయం 11 గంటల 15 నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈఏపీసెట్ రిజల్ట్స్ ను రిలీజ్ చేశారు. తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాల్లో ఏపీ విద్యార్థులు సత్తాచాటారు. ఏపీకి చెందిన పల్ల భరత్ చంద్ర ఇంజినీరింగ్ స్ట్రీమ్ లో మొదటి ర్యాక్ కైవసం చేసుకున్నాడు. తెలంగాణకు చెందిన ఊదగండ్ల రామ చరణ్ రెడ్డి రెండో ర్యాంక్ తో మెరిశాడు. అగ్రికల్చర్-ఫార్మసీ విభాగంలో తెలంగాణకు చెందిన సాకేత్ రెడ్డి పెద్దకగరి ఫస్ట్ ర్యాంక్ తో సత్తాచాటాడు. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి విద్యార్థుల రిజిస్టర్డ్ మొబైల్‌కే నేరుగా ఫలితాలు అందించారు. ఇంజినీరింగ్‌లో 2 లక్షల 20 వేల 326 మంది దరఖాస్తు కోగా 2 లక్షల 7 వేల 190 మంది విద్యార్థులు హాజరయ్యారు. క్వాలిఫై అయిన వారు లక్షా 51 వేల 779 మంది. అర్హత సాధించినవారు 73.26 శాతం. బైపీసీలో 86 వేల 762 మంది దరఖాస్తు కోగా 81 వేల 198 మంది విద్యార్థులు హాజరయ్యారు. 71 వేల 309 మంది విద్యార్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులు 87.82 శాతం.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..

### మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,మే 11: తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదించిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం తోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిగా చూపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వా నిదేనని పేర్కొన్నారు.

## ఆర్మీ కమాండర్లకు ఫుల్ పవర్



న్యూఢిల్లీ,మే 11:భారత్‌తో కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనూ పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలోకి తొక్కడాన్ని ఇండియన్ ఆర్మీ సీరియస్‌గా తీసుకుంది. ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘిస్తే కౌంటర్ చర్యలు తప్పవని హెచ్చరిక సందేశాలిచ్చింది. పాక్ ఉల్లంఘనలకు పాల్పడితే కౌంటర్ ఆటాక్ ఇచ్చేందుకు వెస్ట్రన్ బోర్డర్స్‌లోని ఆర్మీ కమాండర్లకు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పూర్తి అధికారులు ఇచ్చారు. పాక్ కాల్పుల విరమణను ఉల్లంఘించడంపై ఆర్మీ కమాండర్లతో ద్వివేది సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను శనివారం ప్రకటించారు. ఆ వెంటనే భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సాయంత్రం 5 గంటలను నుంచి కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దుల వెంబడి డ్రోన్‌లతో దాడికి దిగింది. పలు చోట్ల కాల్పులకు తెగబడింది. వీటిని భారత్ సైన్యం సమర్థంతంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 22న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలో విరుచుకుపడి 26 మంది టూరిస్టులను అత్యంత పాశవికంగా కాల్చిచంపడంపై భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇందుకు ప్రతిచర్యగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి భారత బలగాలు చొచ్చుకెళ్లి 26 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. రాడార్ ఇన్‌స్టలేషన్స్, కమాండ్, కంట్రోల్ సెంటర్లు, ఆయుధ గిడ్డంగులపై శతఘ్నుల వర్షం కురిసింది.

## ఆపరేషన్ సిందూర్ పై చర్చ పెట్టాలి..

### ప్రధానికి రాహుల్, ఖర్గే లేఖ




న్యూఢిల్లీ,మే 11:పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖలు రాశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని ప్రధాని మోడీని కోరారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డిసి నుండి, తరువాత భారత్, పాకిస్తాన్ ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటనలు చేయడం, ఆ తర్వాత పరిస్థితులపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే మీకు మళ్ళీ లేఖ రాశారు. రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడిగా, నేను ఈ అభ్యర్థనకు మద్దతుగా లేఖ రాస్తున్నాను" అని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. "పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ గురించి ప్రజలు, ప్రజా ప్రతినిధులు చర్చించడం చాలా ముఖ్యం. ఇది రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఒక అవకాశం అవుతుంది. మీరు ఈ డిమాండ్‌ను త్వరగా పరిశీలిస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. తర్వాత పాకిస్తాన్ భారత్ పై దాడులు చేసింది.

## పాకిస్తాన్‌పై "బ్రహ్మోస్"తో భారత్ దాడి.!




న్యూఢిల్లీ,మే 11:పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరుతో పాకిస్తాన్‌లోని పలు ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడిలో జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన కార్యాలయాలతో పాటు వాటి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. 100కు పైగా ఉగ్రవాదుల్ని హతమార్చింది. అయితే, ఈ దాడుల్లో భారత్ "బ్రహ్మోస్ " సూపర్ సోనిక్ క్షిపణిని ఉపయోగించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ బికనీర్ ప్రాంతంలో క్షిపణికి సంబంధించిన బూస్టర్, నోస్ క్యాప్ లభించాయి. దీనిని బట్టి చూస్తే "ఆపరేషన్ సిందూర్"లో భారత్ ఈ క్షిపణిని ఉపయోగించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా, పాకిస్తాన్ పంజాబ్‌లోని బహవల్పూర్ జైషే మహ్మద్ ఉగ్ర కార్యాలయంపై దీనిని ప్రయోగించి ఉండొచ్చని తెలుస్తోంది. బహవల్పూర్ అంతర్జాతీయ సరిహద్దు నుంచి 100 కి.మీ దూరంలో ఉంది. దీనిపై అత్యంత ఖచ్చితత్వంతో దాడి జరిగింది. భారత్, పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని మోహరించడంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, మే 11: ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబు ఇచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్ లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ను రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్ గా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. కేవలం పాకిస్తాన్ సరిహద్దే కాదు.. రావల్పిండి పైనా దాడి చేశామన్నారు. బ్రహ్మోస్ క్షిపణితో శత్రువుకు మన శక్తిని తెలియజేశామని అన్నారు. 40 నెలల్లోనే బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్‌ను పూర్తి చేశారని ఇంత తక్కువ సమయంలో ఈ యూనిట్ సిద్ధం చేసిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. కాగా.. దాదాపు రూ.300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉచితంగా 80 హెక్టార్ల స్థలాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగీ మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణి పనితీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్‌ను అడగండని చమత్కరించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని చెప్పారు.

## పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసిన ట్రైనీ ఎస్సై స్వాతి



గంగాధర తెలంగాణ పత్రిక మే 11...గంగాధర మండల పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్సై స్వాతి ఆదివారం పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై స్వాతి మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి మత పరమైన గొడవలు తగాదాలు కానీ రెచ్చగొట్టే విధంగా ఉండకూడదని అందరూ కలసి మెలసి ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు. ఒక వేళ మత కలహాలు, గొడవలు, ప్రేరేపించే పనులు చేస్తే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సైనికుల అర్గోగ్యం కోసం హనుమాన్ మందిరంలో ప్రార్ధనలు చేసిన:ఎంపి ధర్మపూరి అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 11:సరిహద్దుల్లో దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న సైనికుల ఆరోగ్యం,విజయం కోసం దేవుణ్ణి ప్రార్థించామని ఎంపీ అర్వింద్ అన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "మనం సైతం దేశం కోసం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ హనుమాన్ మందిరంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ పాక్ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన ప్రతి ఒక్కరు చూశారన్నారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించినదిగా పరిగణిస్తున్నామన్నారు.పాక్ దేశం అంతర్గతంగా విభజించబడి ఉందన్నారు. కొంతమంది టెర్రరిస్ట్ లకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 11 :భువనగిరి, పట్టణ నూతన సిఐగా,నియమితులైన రమేష్ ని, జర్నలిస్ట్ ఫెడరేషన్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియాక్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భువనగిరి పట్టణం లో శాంతి భద్రతలను కాపాడాలని అన్నారు. అలాగే సీఐ రమేష్ మాట్లాడుతూ, శాంతి భద్రత ల విషయం లో జర్నలిస్ట్ లు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## మిషన్ భగీరత డి ఈ గా సృజన్ చక్రవర్తి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక మే 11జహీరాబాద్ డివిజన్ ఇంచార్జ్ డి ఈ గా ఝరాసంగం ఎ ఈ ఈ గా పనిచేస్తున్న సృజన్ చక్రవర్తి నియమితులయ్యారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం డి ఈ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్యరావు ను కలిసి బోకెను అంధజేశారు. ఇంతవరకు డి. ఈ గా పనిచేసి సాబేర్ అహ్మద్ స్తానంలో సృజన్ చక్రవర్తి నియమితులయ్యారు.

## అదునపు తరగతి గదుల నిర్మాణనికి నిధులు మంజూరు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 11:జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథాలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునపు తరగతి గదుల నిర్మాణానికి 15 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు..కాగ గతంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో విద్యార్థులు అదనపు తరగతి గది నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరగా వెంటనే స్పందించి ప్రభుత్వ విప్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధుల నుండి 15 లక్షలు కేటాయించడం జరిగింది..అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిందుకు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభుత్వ విప్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..

# అంగరంగ వైభవంగా శ్రీ భూనిలా సహిత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం





వేములవాడ, మే,11, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ బూనీల సహిత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ ఈఓ వినోద్ పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు,రాచకొండ రామాచార్యులు సంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించగా రాజన్న ఆలయ అర్చకులు విజయ సింహాచారి,రామకృష్ణ చారి హర్షవర్ధనా చారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు.కరీంనగర్ లోని సప్తగిరి కాలనీకి చెందిన (కోదండ రామాలయం) సజ్జప్ప కళాక్షేత్రం, సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీవారి నాట్య (నృత్యాలు) అందరినీ అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే వారిని అభినందించి సన్మానించారు. నాంపల్లి గుట్టపై ఐదు రోజులపాటు జరిగే కళ్యాణ మహోత్సవానికి దాతలుగా తోపుచెర్ల శ్రీనాథ్ స్వాతి దంపతులు. వరంగల్ కు చెందిన వాస్తవ్యులు వ్యవహరించారు. (ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. )భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి జల ప్రసాదం పేరిట రాసమడుగు నర్సింగారావు ముస్తాబాద్ అందజేశారు. భక్తుల సౌకర్యార్థ ఆలయం మెట్ల వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్,అశోక్,ఈఈ రాజేష్,డిఈ మహిపాల్ రెడ్డి,సూపరిడెంట్లు వెంకటరాజు,పూజిత,నాంపల్లి గుట్ట ఆలయ ఇన్చార్జి నరేందర్ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500 పైగా భక్తులు పాల్గొనగా కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.ప్రభుత్వ విప్ కామెంట్స్.అంగరంగ వైభవంగా లక్ష్మి నరసంహస్వామి కళ్యాణం నేడు నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాలుగా స్వామీ వారి కళ్యాణ మహోత్సవం పల్గొంటున్నాను.మన సనాతన ధర్మాన్ని కపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.స్వామీ వారి ఆశీస్సులతో ప్రజలంతా



ఆయురారోగ్యాలతో ఉండాలి.లక్ష్మి నరింహస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే పనులు రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి నిర్విఘ్నులు తలెత్తకుండా ఉండాలి.నాంపల్లి గుట్టపై కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.పోలీస్ సిబ్బంది మెడికల్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంప్ ఫైర్ ఇంజన్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

## తుమ్మల సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం అన్నదానం ఏర్పాటుచేసిన తుమ్మల కుటుంబ సభ్యులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 11.యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి మరియు బొడ్రాయి కట్ట మైసమ్మ పండుగల సందర్భంగా ఆదివారం కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం తుమ్మల సేవాసమితి ఆధ్వర్యంలో వారి కుమారులు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఇష్ట దైవమైన శ్రీ చెన్నకేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ చెన్నకేశ్వర స్వామి చాలా మహిమగల దేవుడని అన్నారు మా నాన్న జ్ఞాపకార్థం ఆలయానికి వచ్చిన భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుమ్మల పద్మమ్మ తుమ్మల శ్రీనివాస్ అరుంధతి తుమ్మల శ్రీనివాస్ లక్ష్మి తుమ్మల శ్రీధర్ అపర్ణ ఏ దేవేందర్ జయశ్రీ ఏ ఉదయ్ రాజ్ అమూల్య ఏ వరుణ్ రాజ్ ఏ చరణ్ రాజ్ ఏ ప్రభాకర్ ఏ రాహుల్ ఏ తరుణ్ తుమ్మల కుటుంబ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష - 2025 సందర్భంగా అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-11 పోలీస్ కమిషనర్ వెల్లడి పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష - 2025 ప్రవేశం కోసం జిల్లా లోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తేది: 13-05-2025 నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు (16) పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్ నిషేధిత ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

కావున నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జర గకుండా ముందస్తు గా నిరోధించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది. అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమి కూడరాదు. నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్‌లను 13-05-2025 (ఉదయం 07.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు) మూసివేయాలి. పై నిషేధిత ఉత్తర్వులు 13-05-2025 (ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు) అమలులో ఉంటాయి.



## శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయానికి ధ్వజస్తంభం బహుకరణ

### దాత గంజి వెంకట్ పాపిరెడ్డి అరుణ దంపతులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గంజి వెంకట్ పాపిరెడ్డి అరుణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీచెన్న కేశవ స్వామి ఆలయానికి ధ్వజస్తంభం బహుకరించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేశామని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆశీస్సులు మాకు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం గ్రామంలో శ్రీ చెన్నకేశ్వర స్వామి జాతర ఘనంగా నిర్వహిస్తారని ప్రతి సంవత్సరం శ్రీ చెన్న కేశవ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహిస్తామని ప్రతి సంవత్సరం ప్రతి బ్రహ్మోత్సవాలకు మా కుటుంబ సభ్యులు పాల్గొంటామని మాకు తోచిన సహాయం చేస్తామని భగవంతుని ఆశీస్సులు మా కుటుంబానికి ఎల్లవేళలా ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో గంజి నకుల్ రెడ్డి నికిత శీనయ్య కొమురెల్లి మసూదన్ రెడ్డి కొమురెల్లి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 11 (తెలంగాణ పత్రిక) విద్యాభారతి హైస్కూల్ 1999-2000 పదవ తరగతి సిల్వర్ జూబ్లీ సమ్మేళనం స్నేహం చిరకాలం నిలిచే బంధం అని మరోసారి నిరూపితమైన సందర్భంగా, ముల్కనూర్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఒక భావోద్వేగ వేదికగా మారింది. 1999-2000 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యాభారతి హైస్కూల్ పూర్వ విద్యార్థులు, 25 సంవత్సరాల అనంతరం మే 12న సిల్వర్ జూబ్లీ సమ్మేళనంగా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రద్ధాభిమానాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలంతోనూ మారని మమకారాన్ని ప్రతిబింబించేలా, నాటి రోజుల్ని గుర్తు చేసుకుంటూ, ఒకరితో ఒకరు కౌగిలించుకుని ఆనందాశ్రువులు కార్చారు. ఈ జ్ఞాపకాల సందడి మధ్యే పాఠశాలలో వారికి బోధన కలిగించిన ఉపాధ్యాయుల్ని ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంఘటనలు అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. సమ్మేళనం శుభాకాంక్షలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా సాగింది. అనంతరం అందరికీ జ్ఞాపికలు పంపిణీ చేసి, విందు భోజనంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకలో బేరె యాదగిరి, అల్లం నర్సయ్య, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, ప్రకాష్, ఉమామహేశ్వర్, సిహెచ్ గోపాల్ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, శ్రీలత, హరిప్రియ, పున్నం రవీందర్, హిమసాగర్, వంగ శ్రీధర్, జయప్రకాష్, అనిత, సుజాత, నీలం రాజేష్, మద్ది అజయ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి



సంగారెడ్డి మే 10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అయోగ్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతామని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పౌరుడిలో సనాత ధర్మము యొక్క తాత్పర్యం వాణి సారాంశం గాని నేర్చుకొని ఉండాలని ఆయన తెలిపారు. హిందువులందరూ వేరువేరుగా ఉన్న రాదని ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తూ ఒకటిగా ఉండాలని ఆయన తెలిపారు. హిందూ ధర్మంలో అనేకమైన అంశాలు ఉన్నాయి మనము ఏమాత్రం నేర్చుకోలేము కొన్ని కొన్ని నేర్చుకొని హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడే విధంగా మనందరం కృషి చేయాలని ఆయన సంగారెడ్డి లోని పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తెలపడం జరిగినది.

## న్యాక్ ఆధ్వర్యంలో ల్యాండ్ సర్వేలో శిక్షణ



ధర్మసాగర్ మే 11(తెలంగాణ పత్రిక):నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ల్యాండ్ సర్వేయర్ కోర్స్ ( సెల్ఫ్ ఫైనాన్సుడ్ ) లో నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలో శిక్షణ ప్రారంభించనున్నట్లు వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ గోలి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాండ్ సర్వేయర్ కోర్సు ఫీజు 14700 రూపాయలు ఉంటుందని కోర్సు సమయంలో ఉచితంగా యూనిఫాం స్టేషనరీ అందించడం జరుగుతుందని శిక్షణ పూర్తయిన వెంటనే స్కిల్ డెవలప్మెంట్ న్యాక్ సర్టిఫికెట్ అందజేయబడుతుందని ఈ సర్టిఫికెట్ తెలంగాణ ప్రభుత్వం చే ప్రారంభింపబడిన భూభారతి స్కీం లో ట్రైనింగ్ అనగా సర్వే ఆఫ్ ఇండియా గచ్చిబౌలి తాలింలో అడ్మిషన్ పొందుటకు ఉపయోగపడుతుందని ఈ ట్రైనింగ్ ద్వారా స్వయం ఉపాధి పొందుటకు పూర్తి స్కిల్స్ నేర్పించబడునని ఉద్యోగ అవకాశములు నిర్మాణ రంగంలో ఎం ఎన్ సి కంపెనీలలో చూపించబడునని ఆసక్తి గల హనుమకొండ వరంగల్ జిల్లాలోని అభ్యర్థులు ఇంటర్ డిగ్రీ డిప్లొమా విద్యార్హత పత్రాలతో ఆధార్ కార్డ్ 4 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో మే 21వ తేదీ లోపు అప్లై చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు డి ప్రసాద్ సెంటర్ ఇన్చార్జ్ హసన్పర్తి 9441975438 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని వె ల్మజాల, గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15వ తేదీ నుండి31 తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మన్నే.అగ్గి రాములు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని క్యారం,చెస్, స్పోకెన్ ఇంగ్లీష్,యోగా,చిత్రలేఖనం, కమ్యూనికేషన్స్ స్కిల్స్ లలో ప్రత్యక్ష శిక్షణ నిర్వహించినట్లు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## గరిడేపల్లి మండల పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి: మే11 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడుగా దూరే వినోద్, ఉపాధ్యక్షుడిగా మచ్చ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చింతమల్ల జయరాజ్, కోశాధికారి లతీఫ్ పాషా,కమిటీ సభ్యులుగా లింగయ్య, వెంకటేష్, విజయ్, ప్రదీప్, రవి, మట్టయ్య, సతీష్, జానీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ యూనియన్, మరియు హెల్త్ కార్డులు, గురుంచి చేర్పిచుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎస్ కే రఫీ, తిరపయ్య, పిట్ట వెంకటేష్, నందిపాటి అరవింద్, బిల్లా రాము, ఆలంపల్లి శేఖర్,పిట్ట గోపి, రామాంజి, శ్రీను, వెంకన్న, వీరస్వామి,మట్టయ్య,మురళి, వినోద్, వంశీ,మహేష్, చింటూ, ప్రేమ్ కుమార్, బొజ్జ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ట్రంప్ సుంకాల దాడిపై ఇండియా ఎలా స్పందించాలి?

తాను ప్రతిపాదించిన సుంకాల హెచ్చింపును ట్రంప్ 90 రోజులపాటు వాయిదా వేశాడు. ఇండియా, ఇతర దేశాలు వెంటనే ట్రంప్ సుంకాల దాడికి స్పందించనవసరం లేదనుకున్నా, 90 రోజుల తర్వాతనైనా స్పందించాలి కదా. ఇదేమీ ముగిసిపోయిన కథ కాదు. తనకు నచ్చిన విధంగా నడుచుకోని ఏ దేశం మీదనైనా సుంకాలను అధికంగా విధిస్తానని ట్రంప్ బెదిరిస్తున్నాడు. అమెరికా ఆధిపత్యాన్ని చెలాయించడానికి సుంకాల పెంపును ఒక ఆయుధంగా వాడుతున్నాడు. మరోపక్క అలా పెంచిన సుంకాల ద్వారా తన దేశంలో ఉత్పత్తి కార్యకలాపాలను పెంచుకోడానికి, అమెరికా వ్యాపార లోటును తగ్గించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. మనం ఇప్పుడు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక కొత్త దశను చూస్తున్నాం. పరిస్థితి అంతా సజావుగానే ఉన్నట్టు ఇండియా వంటి దేశాలు గనుక నటించడానికి పూనుకుంటే అంతకన్నా అర్థం లేని విషయం ఇంకొకటి ఉండదు. ఇక్కడ విధానాలను యథావిధిగా కొనసాగించేద్దాం అని ఇండియా భావిస్తున్నట్టు ఉంది. ఇప్పుడు కొనసాగిస్తున్న విధానాలు దేశంలోని శ్రామిక ప్రజానీకానికి చాలా కష్టాలను తెచ్చిపెట్టాయి. ఆ విధానాలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్న రోజుల్లోనే శ్రామిక ప్రజలు చాలా కష్టాలు పడ్డారు. ఇప్పుడు తాజా పరిస్థితిలో కూడా ఆ విధానాలనే కొనసాగిస్తే దాని వలన వారు మరింత ఎక్కువగా కష్టాలపాలౌతారు. అంతేగాక, అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తనానికి మనం మరింతగా తలొగ్గవలసి వస్తుంది. "యథావిధిగా వ్యాపారం" అంటే ప్రపంచ మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని, దాని నుండి పూర్తి ప్రయోజనాన్ని పొందడానికి ఇండియా వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను నిబంధనలు లేని స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతించాలని, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ మీద నియంత్రణ కొనసాగించకూడదని అర్థం. నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టిన సమయంలో చెప్పినది ఇదే. ఈ వాదన శుద్ధ తప్పు, అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయినప్పుడే ఆ సంగతి స్పష్టం అయిపోయింది. ఇప్పుడు ట్రంప్ ప్రదర్శిస్తున్న తెంపరితనం స్వేచ్ఛా వ్యాపారం అనేది వొట్టి బోగస్ వాదన అని మరీ స్పష్టంగా తేల్చేసింది. నయా ఉదారవాద విధానాలు భారతదేశ ప్రజానీకపు జీవితాలకు, మన దేశ స్వాతంత్ర్యానికి వినాశనకరంగా పరిణమించాయన్న వాస్తవాన్ని ఇప్పుడైనా గ్రహించకపోవడం అంటే అది చాలా ప్రమాదకరం. నయా ఉదారవాద విధానాలను బలపరుస్తున్న కొందరు వాదిస్తున్న తీరు ఇలా ఉంది: ఇప్పుడు అమెరికా, చైనాల నడుమ సుంకాల యుద్ధం నడుస్తోంది గనుక, ఇకముందు కాలంలో వారిద్దరి మధ్యా వాణిజ్యం కొనసాగే అవకాశం లేదు కనుక, అమెరికాతో వాణిజ్యం నడపడానికి చైనా స్థానాన్ని భారతదేశం తీసుకోవాలి. ఈ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. ఇప్పుడు అమెరికాతో వాణిజ్యాన్ని నడపాలంటే మన దేశం ట్రంప్‌ను సంతృప్తిపరచాలి. అప్పుడు మన దేశం నుండి ఎగుమతులు అమెరికాకు తాత్కాలికంగానైనా పెరగవచ్చు. అయితే, ఇప్పుడు ట్రంప్ సాగిస్తున్న యుద్ధం చైనాను తన వాణిజ్య భాగస్వామిగా ఉండకుండా చేయడానికి కాదు. అమెరికాకు వాణిజ్యంలో ప్రస్తుతం ఉన్న లోటును తగ్గించుకోవడం ట్రంప్ లక్ష్యం. అంటే తాత్కాలికంగా చైనాకు బదులు మనం అమెరికాతో సాగించే వాణిజ్యం ఎంతో కాలం పాటు కొనసాగే అవకాశం లేదు. అయినప్పటికీ, తాత్కాలికంగానైనా ప్రయోజనం పొందాలంటే మనం చైనా స్థానాన్ని ఆక్రమించడానికి తాపత్రయపడే ఇతర దేశాలతో పోటీ పడాలి. ఆ దేశాలతో పోటీ పడి మన రూపాయి విలువను తగ్గించుకోవాలి. ఇప్పటికే మన రూపాయి మారకపు విలువ క్షీణిస్తోంది. అది మరింత హీన స్థాయికి చేరుతుంది. అది కూడా మనం ట్రంప్ విధించిన అధిక సుంకాలకు ప్రతిస్పందించకుండా ఉన్నప్పుడు మాత్రమే. అంటే అమెరికా నుండి వచ్చే దిగుమతుల మీద మనం సుంకాలను పెంచకుండా ఉండాలి. ట్రంప్ మాత్రం తాను పెంచిన సుంకాలను అలాగే కొనసాగిస్తాడు. దీనివలన మన రూపాయి మారకపు విలువ మరింత పడిపోతుంది. మన నయా ఉదారవాద సమర్ధకుల సలహాను పాటిస్తే జరిగేది ఇదే. రూపాయి మారకపు విలువ తగ్గిపోతే దాని ఫలితంగా కార్మికుల నిజవేతనాలు పడిపోతాయి. దీనిని ఒక తేలికపాటి ఉదాహరణతో వివరించవచ్చు: ఒక దేశం రూ.220 విలువగల సరుకులను ఉత్పత్తి చేసిందనుకుందాం. అందులో దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.100 అని, కార్మికుల వేతనాల ఖర్చు రూ.100 అని, రూ.20 పెట్టుబడిదారుడికి మిగిలే లాభం అని అనుకుందాం. ఇప్పుడు రూపాయి మారకపు విలువ 10 శాతం తగ్గిందనుకుంటే దాని ఫలితంగా దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.110 అవుతుంది. కార్మికుల నిజవేతనాల స్థాయిగాని, పెట్టుబడిదారుడి లాభం స్థాయిగాని యథాతథంగా కొనసాగితే అప్పుడు కార్మికుల వేతనాలు రూ.110, పెట్టుబడిదారుడి లాభం రూ.22 అవుతాయి. అప్పుడు ఉత్పత్తి అయిన సరుకు విలువ రూ.242 అవుతుంది. ఇది అంతకు ముందు ఉన్న విలువ కన్నా 10 శాతం ఎక్కువ. అయితే ఈ సరుకు విలువ డాలర్లలో లెక్కించినప్పుడు గతంలో ఎంత రేటు ఉండేదో ఇప్పుడూ అంతే ఉండాలి. అలా ఉండాలంటే పెట్టుబడిదారుడి లాభం వాటా కాని, కార్మికుల వేతనాల వాటా కాని లేదా రెండూ కాని తగ్గాలి. పెట్టుబడిదారీ సమాజంలో లాభం ఎంత ఉండాలనేది నిర్ణయించుకునేది పెట్టుబడిదారుడే. కనుక తన లాభాన్ని తగ్గించుకోడు. ఇక మిగిలింది కార్మికుల వేతనాలు మాత్రమే. వాటిని కార్మికులు నిర్ణయించగలిగే స్థితి లేదు. అందుచేత అనివార్యంగా కార్మికుల నిజ వేతనాలు తగ్గిపోతాయి. అదే సుంకాల విషయంలోనైతే వాటిని కొన్ని ఎంపిక చేసిన సరుకుల మీద మాత్రమే విధిస్తారు కనుక దిగుమతి చేసుకునే ఇన్‌పుట్స్ మీద సుంకాలను పెంచకపోతే కార్మికుల వేతనాలు తగ్గకపోవచ్చు. నయా ఉదారవాద సమర్ధకులు ట్రంప్ సుంకాలను పెంచినా, మనం పెంచకుండా ఉండాలని, మన రూపాయి మారకపు విలువను తగ్గించుకుని వాణిజ్యాన్ని కొనసాగించాలని అంటున్నారు. అంటే వీరు పరోక్షంగా కార్మికుల నిజవేతనాలను మరింత తగ్గించాలని సూచిస్తున్నారన్నమాట. ట్రంప్ విధించే అధిక సుంకాలకు మూల్యం కార్మికులు చెల్లించాలని వీరంటున్నారు. ట్రంప్ మొత్తంగానే తన దిగుమతులను తగ్గించుకుని అంటే ఉపాధి అవకాశాలు అదనంగా కలిగేవి ఏమీ ఉండవు. మన రూపాయి విలువను తగ్గించుకుని చౌకగా అమెరికాకు ఎగుమతులు చేసినా, అక్కడ వాటిని కొనేవారు పెరగనప్పుడు ఇక్కడ మన ఉపాధి అవకాశాలు ఉన్నవి కూడా తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అమెరికాతో చైనా ఇంతవరకూ సాగించిన వాణిజ్యం స్థానంలోకి చొరబడడానికి ప్రయత్నించే వివిధ దేశాలు తమ తమ కరెన్సీల మారకపు విలువలను తగ్గించుకోడానికి సిద్ధపడినప్పుడు వాటి నడుమ ఒక పోటీ నెలకొంటుంది. అప్పుడు ఇండియా కూడా వాటితో పోటీ పడాల్సి వుంటుంది. ఇలాంటి పోటీలో రూపాయి మారకపు విలువ పడిపోబోతోందని అంచనా వేసే స్పెక్యులేటర్లు ముందుగానే మన దేశం నుండి తమ సంపదను వేరే ప్రాంతాలకు తరలించడం మొదలుపెడతారు. దానివలన రూపాయి విలువ మరింత పడిపోతుంది. అది కార్మికుల జీవితాలను మరింతగా దుర్భరం చేస్తుంది.

# కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు సిఐటియు



సంగారెడ్డి మే 11(తెలంగాణ పత్రిక) న్యూస్ ఫర్ నీది.. కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్ లో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెను భారీ ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. అసలు కేంద్ర ప్రభుత్వానికి ధైర్యం లేక పెట్టుబడుదారులకు ఉత్తసు పలుకుతుందని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఒక కంపెనీలో మిగులు బడ్జెట్ ఉంటుందని ఆ కంపెనీ యొక్క యజమాన్యం కార్మికులకు అందేలా జీతాలు ఇవ్వాలని లేనియెడల ఆ యొక్క కంపెనీలపై ధర్నాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి చెడు విధానాలు లేనిపోని యాక్టర్లు తెచ్చి కార్మికులకు దెబ్బ కొట్టే విధంగా పనిచేస్తుందని ఆయన విమర్శించారు. ప్రతి విషయంలోనూ తోషిబా అనే ఒక ఫ్యాక్టరీ ఉంటుంది దాంట్లో కార్మికులు కావాలంటే పది సంవత్సరాలు పడుతుంది. కార్మికుడికి 25 ఏళ్ల నుంచి తోషిబా కంపెనీలో పని చేస్తే 10 సంవత్సరాలు అంటే 35 ఏళ్లకు పర్మినెంట్ అయితే ఆయనకు జీతం ఏమి వస్తుంది. పిల్లలు ఎలా పోలిసించుకోవాలి పిల్లల పెళ్లిళ్లు ఎలా చేయాలి భార్య పిల్లలు ఎలా చదివించాలి అని ఆలోచనలో ఉన్నారని వారు తెలిపారు. ఇలాంటి ఆలోచనలు మానుకొని తోషిబా ఫ్యాక్టరీని, సరైన పద్ధతిలో పెట్టి ఉద్యోగస్తులకు సరైన జీతాలు ఇచ్చి పోటీలకు డబుల్ జీతం కట్టేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారులిసిఐటియు యూనియన్ ఉన్న ఆ యొక్క కంపెనీలో ఏం జరుగుతుందని ఆలోచన కూడా సిఐటియు అధ్యక్షుల వారికి తెలియకుండా ఉంటుందని కార్మికులు తెలపడం జరిగినది. ఇలాంటప్పుడు 20వ తారీకు అందరూ వస్తారు కాబట్టి మాట్లాడుకుందామని ఆయన తెలపడం జరిగినది.

# గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

## క్రీడాకారులకు 65 మందికీ టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన సిరిపురం సమ్మరాజు

### గంగాధర ట్రై ని ఎస్.ఐ కే.స్వాతి, చేతుల మీదుగా క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత



గంగాధర తెలంగాణ పత్రిక మే 11:గంగాధర మండలం కేంద్రంలో జరుగతున్న ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపులో ఈరోజు సిరిపురం సమ్మరాజు మెమోరియల్ కప్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ మ్యాచ్ కీ ముఖ్యఅతిథి గా ట్రై ని,ఎస్ ఐ. స్వాతి పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములు సహజము అని తెలిపారు. యువత ఎప్పుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు మరియు క్రీడాలా వైపు ప్రయాణం చేయాలి అని తెలిపారు క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు జీవితం లో వ్యాయామం ఒక భాగంగా అలవాటుచేసుకోవాలి. ఎందుకంటే ఈరోజుల్లో చెడు వేసానాలు వెళ్లకుండా ఉండాలి అంటే క్రీడాలా వైపు ద్రుష్టి మల్చుకోవాలని కోరారు ఈరోజుల్లో డ్రగ్స్ గంజాయి యువత చాలా మంది బానిసలుగా మారుతున్నారు ఎస్ ఐ తెలిపారు. సిరిపురం సమ్మరాజు యువ క్రీడాకారులకు 65 మందికి టీషర్ట్స్ స్పాన్సర్స్ చేశారు. వారికి ఎస్ఐ మరియు గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గత పదిహేను రోజులు నుండి దాదాపు 80 మంది ఉదయం సాయంత్రం కోచ్ గంట విజయ్ ఆధ్వర్యంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు జాతీయ క్రీడాకారుడు ఠాగూర్ గంట విజయ్ ,కట్ల శ్రీనివాస్ ,గుజ్జెటి లవకుమార్ , ఉపేందర్,గంట, వివేక్, రామకృష్ణ. మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బెస్ట్ సైకాలజిస్ట్ అవార్డును అందుకున్న పున్నం చందర్



సిరిసిల్ల టౌన్ మే 11తెలంగాణ పత్రిక :రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నం చందర్ " బెస్ట్ సైకాలజిస్ట్" అవార్డ్ - 2025 ను ఆదివారం అందుకున్నారు. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి మహిళా కమిషన్ చైర్ పర్సన్ త్రిపురాణ వెంకటరత్నం చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా విశిష్ట సేవలందించిన మానసిక నిపుణులకు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా ఈ పురస్కారాన్ని అందజేస్తుండగా పున్నం చందర్ దీన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోత్కూరి రామ్ చందర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా సైకాలజిస్ట్ పున్నం చందర్ ప్రజల మానసిక సమస్యల పరిష్కారానికి నూతన పద్ధతులను వినియోగిస్తూ వ్యక్తిగత కౌన్సిలింగ్, వర్క్ షాపులు, అవగాహన కార్యక్రమాల ద్వారా అనేకమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. సైకాలజిస్ట్ పున్నం చందర్ మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని ఎంతో గొప్ప గౌరవాన్ని అందించిందని పేర్కొంటూ మానసిక ఆరోగ్యం పై సమాజంలో అవగాహన పెంచడానికి తనవంతు సేవలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సైకాలజిస్ట్ లు పాల్గొన్నారు. పున్నం చందర్ కు అవార్డు రావడం పట్ల సైకాలజిస్టులు వై ఆంజనేయులు, ఏ ఈశ్వర్, శ్రీనివాస్, అయ్యప్ప రాము, తిరుమల పలువురు అభినందించారు.

# అమ్మ మీరు చూపించిన ప్రేమ చేసిన త్యాగానికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను..

## ఎల్లప్పుడు నీతో సంతోషంగా ఉంటాను.. మదర్స్ డే శుభాకాంక్షలు అమ్మ..

## సృష్టికి మూలం అమ్మ. సృష్టికర్త అయిన బ్రహ్మని కూడా సృష్టించింది అమ్మే అని చెబుతారు.




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 11 :- అటువంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మ ఓ అమృతమయి. సృష్టిలో ఉన్న అన్ని సంబంధాలలోనూ నిష్కల్మషమైనది, ప్రేమకు ప్రతిరూపంగా నిలిచేది తల్లి బిడ్డల బంధమే. కన్న బిడ్డల కోసం ఎండనక, వాననక కష్టించి పనిచేసే వారి జీవితాలకు పూల బాటలు వేసిన తల్లులు వందనం...వివరణ.. దేవుడు అన్నిచోట్ల ఉండలేక అమ్మను సృష్టించాడంటారు. అందుకే అమ్మ.. ఎవరికైనా అమ్మే. ఇంకా చెప్పాలంటే.. అమ్మను సృష్టించిన సృష్టికర్త లేరనే వారు ఈ భూమండలం మీద ఉన్నారేమో కానీ.. అమ్మే లేదనే వారు ఒక్కరు కూడా ఈ ధరణితలం మీద లేరంటే అతిశయోక్తి కాదేమో. ఏ కుటుంబంలోనైనా బంధాలు, అనుబంధాలు, బంధుత్వాల మధ్య అమ్మ పాత్ర ఎప్పటికి నిత్య నూతనమే. అమ్మ వంటింటికే పరిమితమనుకున్నా.. ఆ గదిలో వంట పాత్రలకే కాదు.. ఆ కుటుంబ సభ్యుల పాత్రలకు సైతం సమయోచితంగా ఎంత విలువ ఇవ్వాలో తెలిసిన ఒకే ఒక్క వ్యక్తి అమ్మ. అమ్మ ఒక్కరే అయినా.. ఆమె పోషించే పాత్రలు అనేకం. గృహిణిగా, తల్లిగా, సోదరిగా, భార్యగా.. ఇలా ఎన్నో పాత్రల్లో తనకు తెలియకుండానే ఒదిగిపోయి.. ఆ కుటుంబ ఎదుగుదలకు ఊపిరిలూదుతోంది. ఏ ఇంట్లో అయినా తండ్రి ప్రధానమే అయినా.. ఆ ఇంటిలోని అన్ని బాధ్యతలు తనకు తెలియకుండానే అమ్మ తన భుజానవేసుకొంటుంది. ఏ కుటుంబంలోని పెద్ద ఎలా ఉన్నా.. ఆ ఇంటి ఇల్లాలు పొందికగా ఉంటే.. ఆ ఇల్లే స్వర్గ సీమగా మారుతుంది. కడుపులో నలుసుగా పడిన నాటి నుంచి నవ మాసాలు మోసి.. వాళ్లు భూమి మీద పడిన నాటి నుంచి వారిని పెంచి పెద్ద చేసే క్రమం లో ఆ కన్న తల్లి.. తన ప్రాణాలతో సైతం పోరాడుతుంది. ఆ క్రమంలో అవసరమైతే కాలానికి సైతం ఎదురు తిరుగుతుంది. ఇంకా చెప్పాలంటే కన్నతల్లిగా.. తన పిల్లల కోసం సర్వస్వం దారపోస్తుంది. పిల్లలు ఎదిగితే.. తాను ఎదిగినట్లుగానే సంతోషిస్తుంది. తల్లి క్రమశిక్షణతోపాటు ఆర్థిక క్రమశిక్షణతో మసులు కుంటే.. ఇక ఆమె కనుసన్నల్లో పెరిగే పిల్లలు ఆత్మాభిమానంతో నిండుకుండాలా ఉంటారన్నది జగమెరిగిన సత్యం. ప్రపంచంలోని కవులంతా తల్లి గురించి ఎంతో గొప్పగా వర్ణించారు. ప్రపంచంలో ఏ తల్లి అయిన ఏ బాధనైనా భరిస్తుంది కానీ.. కడుపు కోతను మాత్రం భరించలేదంటూ శకుంతలోపాఖ్యానంలో ఆదికవి నన్నయ్య చెప్పిన మాటలు అక్షర సత్యాలు. ఏ ఇంట్లో అమ్మా నాన్నాలు సమానమే అయినా.. ఆ ఇంట్లో పిల్లలకు మాత్రం అమ్మ కొంచెం ఎక్కువ. ప్రపంచంలో నిటారుగా ఉన్న ప్రతీ వెన్నుముక జీవికి ఏ చిన్న పాటి దెబ్బ తిగిలినా.. వారికి తెలియకుండానే వారి రెండు పెదాలు కలిసిపోయి.. అమ్మ అనే పదాన్ని ఉచ్చరిస్తాయి. ఈ విషయాన్ని సృష్టికర్త గమనించే.. అమ్మను ఈ భూ మండలం మీదకు పంపి ఉంటాడు. మే 12, ఇంకా చెప్పాలంటే.. మే రెండో సోమవారం మాతృత్వ దినోత్సవం. హ్యాపీ మదర్స్ డే...... షేక్ షాకీర్

# 13న సంగారెడ్డి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక



సంగారెడ్డి మే 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి లోని జూబ్లీ క్లబ్ లో ఉన్న ఎమ్మెస్ అకాడమీలో ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా 2 క్రికెట్ క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్రెడ్డి ఆదివారం తెలిపారు. 17 నుంచి 25 సంవత్సరాల లోపు ఉన్న క్రీడాకారులు ఎంపికలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఒరిజినల్ ఆధార్ కార్డు. జనన ధ్రువీకరణ పత్రం, 2 పాస్ ఫోటో సైజ్ ఫోటోలతో సహా హాజరు కావాలని అన్నారు. వివిధ గ్రామాల్లో టాలెంట్ ఉన్నటువంటి వివిధ మండలాల నుంచి ఎంపికైన వారు కూడా రావచ్చని ఆయన తెలిపారు జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు మండల స్థాయి తాలూకా స్థాయి అభ్యర్థులు తప్పకుండా వారి ఎంపిక సర్టిఫికెట్లతో రావాలని వారు సూచించారు. సంగారెడ్డి జిల్లాలో ఎంపిక చేయడం రాజేందర్ రెడ్డి ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన - దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 11:వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల పెద్ద వీరస్వామి ద్వితీయ కుమారుడు కోల రమేష్ వెడ్స్ శివాని వివాహ వేడుకలు ఆదివారం సూర్యాపేట పట్టణంలోని విగ్నేశ్వర కళ్యాణ మండపంలో వేద పండితులచే ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ టి.వి.టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ళ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ప్రవీణ్,మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు,వల్లంపట్ల అశోక్ (టీచర్)వార్డ్ నెంబర్లు మెరుగు జానీ పేరుమాళ్ళ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు అనిల్ కుమార్, చింతకాయల వీరేందర్,మెరుగు వెంకన్న, వాకిటి నరేష్, కోల జానకి రాములు, మిర్యాల వెంకన్న, బంటు రాము (డిసిపి),గోపి,అవిరెండ్ల సతీష్, కరుణాకర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులుగా కోడె రమేష్ నియామకం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 11:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులుగా కోడె రమేష్ ను జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నియమించారు ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన ఒక సామాన్య కార్యకర్తగా పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీలో బూత్ స్థాయి అధ్యక్షుడిగా ప్రస్తుతం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తూ పార్టీ యొక్క కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని పార్టీ యొక్క మెప్పు పొంది నేడు మండల అధ్యక్ష పదవి రావడం పట్ల మండలంలోని ప్రజలు అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ అతన్ని అభినందిస్తున్నారు అనంతరం రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లభిస్తుందని అనడానికి నా నియామకమే ఒక నిదర్శనమని తెలిపారు నా నియమానికి సహకరించిన కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లకు కృతజ్ఞతలు తెలిపారు తను మండలంలో అందరితో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండలంలో ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని కోరారు.

# మైతాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

రాయికల్ మే11(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగిత్యాల పట్టణానికి చెందిన వాణి హాస్పిటల్, శ్రీరామ న్యూరో సైకియాట్రి ఆసుపత్రుల ఆధ్వర్యంలో వైద్యులు ప్రణయ్ రెడ్డి, సంతోష్ కుమార్,స్వాతి 300 మందికి ఉచితంగా వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రుల మేనేజర్లు బి. గోపాల్ నాయక్, ఎ. విజయ్ కుమార్ ,స్థానిక పిఎంపిలు రామకృష్ణ, గంగాధర్, లింగారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో భద్రత కరువు.?

# మాయమవుతున్న పరదలు.!

### మార్కెట్ కమిటీ నిర్లక్ష్యం పై ఫైర్ అవుతున్న రైతులు.!





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,11):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోగల మార్కెట్ యార్డ్ లో రైతులు తమ వడ్లును పోసుకొని ఎండబెట్టుకోవడం జరుగుతుంది. సాయంత్రానికల్లా ధాన్యం కుప్పబోసి పరదలు కప్పుకొని ఇంటికి వెళతారు. అయితే మార్కెట్ యార్డులలో రైతులు వెళ్లిన తర్వాత ధాన్యం కుప్పల పూర్తి బాధ్యత ఐకెపి వారే వహించవలసి ఉంటుంది. వడ్లు గాని వడ్లపై ఉన్న పరదలు గాని ఎవరు దొంగిలించినా కూడా ఐకెపి వారిదే బాధ్యత. ఈమధ్య రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఐకేపీ సెంటర్ కు వచ్చి వరి ధాన్యం కుప్పలపై గల పరదాలను దొంగ చాటుగా ఎత్తుకెళ్తున్నారు. అసలు ఐకెపిలో రాత్రి వాచ్ మెన్ గా పనిచేసేది ఎవరు?. రైతులకు పరదాలు ఇచ్చేటప్పుడు రైతుల పేర్లు రాసుకొని పరదాలు ఇస్తున్నారు. మరి పరదలను దొంగ చాటుగా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తే ఎవరు బాధ్యత వహించాలి.? చివరికి రైతుల పైన భారం మోపితే వారు ఎక్కడినుండి డబ్బులు చెల్లిస్తారు. అసలు ఐకెపి లో పనిచేస్తున్న వారి నిర్లక్ష్యం వల్లనే వరదలను ఎత్తుకెళ్తే వారు మాత్రం రైతులపై వేయడం ఎంతవరకు సమంజసం.? మీ ఐకెపి సెంటర్లో పోసిన వడ్లకు, పరదలకు సెక్యూరిటీ లేకపోతే అది మీ సెంటర్ కి సిగ్గుచేటని, మార్కెట్ యార్డు లోని పరదలే దొంగతనానికి గురైతే, ఇక వడ్లకుప్పలకు భద్రత కూడా కరువైనదని మార్కెట్ కమిటీ నిర్లక్ష్యంపై రైతులు ఫైర్ అవుతున్నారు.

# జిల్లాస్థాయి సివిల్ జడ్జిగా ఎంపికైన కాటూరి బిందు ను సన్మానించిన మాదిగ ఐక్యవేదిక



సుజాతనగర్ మండలం మే 11 (తెలంగాణ పత్రిక :ఇటీవల జిల్లా స్థాయి సివిల్ జడ్జిగా ఎంపికైన కాటూరి బిందు ను ఆదివారం నాడు పాల్వంచలో వారి స్వగృహం నందు సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ,ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, మొదటిసారిగా ఒక దళిత మహిళ చదువు ద్వారా భద్రాద్రి జిల్లాలో జడ్జిగా ఎంపిక కావడం దళిత సమాజానికి గర్వకారణం అని, ఇది అన్ని వర్గాల ప్రజలు హర్షించదగ్గ విషయమని ,ఏ వర్గానికి సంబంధించిన వారైనా సరే చదువు ద్వారా గౌరవం వస్తుందని బిందు విషయంలో నిజం అయినదని ,నేడు చదువుకునే మహిళా యువత బిందు ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఎన్నో సంవత్సరాలుగా సమానత్వం లేని మహిళలకు నాటి పూలే దంపతుల కృషి ద్వారా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ గౌరవింపబడుతున్నారని పేర్కొన్నారు బిందు స్పందిస్తూ ,తన తండ్రి కాటూరి సంజీవరావు తనను ప్రత్యేక శ్రద్ధతో చదివించారని, సివిల్ జడ్జి స్థాయిలో రాణించడానికి తన తండ్రి అచంచలమైన శ్రమ ఉన్నదని, ఆ శ్రమకు ఫలితం అందించడానికే కష్టపడి చదివి జడ్జిగా ఎంపికయ్యానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు ,సుజాతనగర్ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ అంకి శెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న ,బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి ,ప్రత్యేక ఆహ్వానితులు మందా రాజు మురిపిటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# పోతంగల్ 10వ. తరగతిలో మండల టాపర్ గా నిలిచిన రితిక కు ఘన సన్మానం

### ప్రతి దళిత బిడ్డలు రితికను ఆదర్శంగా తీసుకొని మంచి చదువులు చదవాలని ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వెల్లడి.....



పోతంగల్ తెలంగాణ పత్రిక.మే 11.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పోతంగల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాయక్వాడ్ లక్ష్మి లాలు దంపతుల కుమార్తె 546 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పోతంగల్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని డాక్టర్ నాగయ్య స్వగృహంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయక్వాడ్ రితిక తో పాటు ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మానం గీత గాయక్వాడ్ రితిక మాట్లాడుతూ ఇంత ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తూ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు , పెద్ద ఏక్లార్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ గురువులు బోధించిన మంచి విద్యను నేర్చుకుని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆమె అనుకున్న కలలను నిజం చేస్తూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి మండల టాపర్గా నిలవడం చాలా అభినందనీయమన్నారు. టాపర్గా నిలిచిన ప్రతి విద్యార్థి మునుముందు ఇలాగే ఉన్నత చదువులు చదివి ఉన్నత రంగంలో చేరాలని వారు పేర్కొన్నారు. పై చదువుల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి దళిత బిడ్డలు నేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు కొనియాడారు.ఈ కార్య క్రమంలో పోతంగల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్రోళ్ల యాదవ్ రావు, హంగర్గా గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు జెండా మస్నాజీ, ఉపాధ్యక్షులు దుక్రి యాదవరావు, చేతన నగర్ గ్రామ అధ్యక్షులు సంజీవ్, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు గొంటి జయరాం, లక్ష్మణ్,,జెండా హన్మంతు,సంతోష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

# మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్



సదాశివపేట,మార్చి 11,( తెలంగాణ పత్రిక ): సదాశివపేట పట్టణంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ తనపై చేసిన తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టారు. సత్యనారాయణ చేసిన ఆరోపణలో ఎలాంటి నిజాలు లేవని అన్నారు. లిఫ్ట్ రోడ్డులో ఉందని అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తనకు ఆరోగ్య పరిస్థితిలో దృష్ట టెంపరరీ లిఫ్ట్ నిర్మాణం చేపట్టి మూడు నెలల లోపు తొలగిస్తానని అధికారులకు లెటర్ కూడా రాసి ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ సర్వేనెంబర్ 590 /1/2/ ఈదుల వాగు వద్ద షెడ్యూల్ ఏర్పాటు చేసే అద్దెకివ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. తనపై చేసిన ఆరోపణను ఆధారాలతో చూపిస్తానని దమ్ముంటే చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. ఏమైనా అక్రమాలు చేసి ఉంటే అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, ఆకుల శివ, శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు

## దత్త గుడిలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-11 ఇండియా – పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా యుద్ధం నేపథ్యంలో భారత త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యం ప్రసాదించాలని, భారత భూబాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారం దత్త గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ యుద్ధంలో భారత్ సైన్యనికి, భారత భూబాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా కుల, మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు దగ్గర్లో ఉన్న మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. కాశ్మీర్ లో పహల్గం ఘటన తరువాత ప్రతి భారతీయునిలో మరిగిన రక్తనికి, ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పడానికి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి – యుక్తులకు నిదర్శనం అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నా పాకిస్తాన్ భారత్ చర్యను భరించలేక భారత దేశంపైన, మన పౌరులపైన దాడులకు పాల్పడటాన్ని భారత్ త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని మళ్ళీ భారత్ పై దాడులు చేయడం పాకిస్తాన్ వంకర బుద్ధి, ప్రపంచదేశాలకు స్పష్టం అయిందన్నారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ భారత్ పైన దాడి చేసే శత్రు దేశాలకు భారత్ సైన్యం తగిన బుద్ధి చెప్తుందని అన్నారు. భారత్ శత్రు దేశాలు మన వైపు కన్నెత్తి చూడాలన్నా ఇక్కడ ఉన్న ఒక్క భారతీయున్ని ముట్టుకోవాలన్నా ఇది ఒక మోదీ గారి హెచ్చరిక అని అన్నారు. భారత్ సైన్యం తలుచుకుంటే పాకిస్తాన్ ను ఇండియా పఠంలో లేకుండా చేస్తుందని భారత దేశ ప్రజలందరు మోదీ కి కేంద్రప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు ప్రపంచ దేశాలు సైతం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ కీ మద్దతు ఇస్తున్నాయని అన్నారు. పాకిస్తాన్ పైన భారత్ ఘన విజయం సాధించి ఉగ్రవాదుల నెత్తుటితో భారత మాతకు వీర తిలకం దిద్దడమే ఆపరేషన్ సిందూర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సివిల్ జడ్జిగా ఎంపికైన కాటూరి బిందు ను సన్మానించిన మాదిగ ఐక్యవేదిక. సుజాతనగర్ మండల అధ్యక్షులు. వేల్పుల్ భాస్కర్





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఇటీవల జిల్లా స్థాయి సివిల్ జడ్జిగా ఎంపికైన కాటూరి బిందు ను ఆదివారం నాడు పాల్వంచలో వారి స్వగృహం నందు సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ,

ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, మొదటిసారిగా ఒక దళిత మహిళ చదువు ద్వారా భద్రాద్రి జిల్లాలో జడ్జిగా ఎంపిక కావడం దళిత సమాజానికి గర్వకారణం అని, ఇది అన్ని వర్గాల ప్రజలు హర్షించదగ్గ విషయమని ,ఏ వర్గానికి సంబంధించిన వారైనా సరే చదువు ద్వారా గౌరవం వస్తుందని బిందు విషయంలో నిజం అయినదని ,నేడు చదువుకునే మహిళా యువత బిందు ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఎన్నో సంవత్సరాలుగా సమానత్వం లేని మహిళలకు నాటి పూలే దంపతుల కృషి ద్వారా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ గౌరవింపబడుతున్నారని పేర్కొన్నారు. బిందు స్పందిస్తూ ,తన తండ్రి కాటూరి సంజీవరావు తనను ప్రత్యేక శ్రద్ధతో చదివించారని, సివిల్ జడ్జి స్థాయిలో రాణించడానికి తన తండ్రి అచంచలమైన శ్రమ ఉన్నదని, ఆ శ్రమకు ఫలితం అందించడానికే కష్టపడి చదివి జడ్జిగా ఎంపికయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు ,సుజాతనగర్ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ అంకి శెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న ,బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి ,ప్రత్యేక ఆహ్వానితులు మందా రాజు మురిపిటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న




డోర్నకల్ మే 11(తెలంగాణ పత్రిక):ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్య.కా.స జిల్లా నాయకులు బాణాల రాజన్న కోరారు.దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప అనేపురం గ్రామంలోని ఉపాధి హామీ పని పనుల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు.కేంద్రం లో మూడవ సారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని,కార్మిక సంఘాల హక్కుల ను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని, ఎనిమిది గంటల పని విధానాలను రద్దు పరిచి, 12 గంటల పని విధానం తేవడానికి చేస్తున్న కుట్రలను కార్మికులు, కర్షకులు,ప్రజలు తిప్పి కొట్టేందుకు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పఠాన్ ఇమాన్ సాబ్, నజియా, సలీమా, రామన్న, పిచ్చమ్మ మల్లికాంబ జ్యోతి సుజాత మమత సురేషు తదితరులు, ఉపాధి హామీ కూలీ లు తదితరులు ఉన్నారు.

## బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పెద్ద కొమిర గ్రామంలో ప్రముఖ టీవీ ఛానల్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పోత్కపల్లి ఎస్సై డి.రమేష్ లు హాజరై మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో షుగర్, బీపీ ఈసీజీ ,టుడీకో వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.బిగ్ టివి స్థాపించి రెండు సంవత్సరాల్లోనే ప్రజల సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారానికి బిగ్ టీవీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. దేశంలోనే బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో మారుమూల పల్లెటూరు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి అన్నారు .నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న బిగ్ టీవీఛానల్ యాజమాన్యానికి ,మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు లోకేష్ బీరకాయల దీక్షిత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,పోత్కపల్లి ఎస్సై డి.రమేష్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ రాపర్తి మల్లేష్, పలకల భాస్కర్ రెడ్డి, సూత్రాల రవి, కోత్తిరెడ్డి రాజిరెడ్డి, నాగపురి సదయ్య,కిషన్ రెడ్డి, నాగపురి కనకయ్య, నాగపురి వెంకటేశ్వర్లుబొంగోని కొమురయ్య, జనార్దన్ రెడ్డి,రంగురాజు మెడి కవర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతనవధూవరులను ఆశీర్వదించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-11 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఖానాపూర్ ఒకటో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కోర్వ గంగా నర్సయ్య కుమారుడి వివాహ మహో త్సవంలో పాల్గొని వధూవరులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతి రెడ్డి ఆశీర్వదించారు.

## గుడికోట ఆలయంలోని స్వామివారిని దర్శించుకున్న సినిమా డైరెక్టర్ వేణు



రాయికల్ మే11 (తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర, సూర్య నారాయణ స్వామి దేవాలయంలో సినిమా డైరెక్టర్ బలగం వేణు ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వేణును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్,ఆలయ కమిటీ సభ్యులు ఎనుగందుల శ్రీనివాస్, సాంబార్ శ్రీనివాస్, మంతెన మహేందర్ రెడ్డి, సంకోజి అశోక్, బత్తిని నిరంజన్ గౌడ్, గట్టుపల్లి శ్రీనివాస్, తిరుమలగిరి వెంకట నరసయ్య, కొత్తపెల్లి గంగాధర్,కొడిమ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 11 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు అనురాగం ఆత్మీయుల మధ్య ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహిత మల్లు గారి నరసయ్య గౌడ్ ఘనంగా నిర్వహించారు అనాథలైన వృద్ధులను అక్కున చేర్చుకుని ఆత్మీయతను పంచుతూ పంచుకుంటూ అందరి పుత్రుడై ఆదరిస్తు మాతృ దినోత్సవ వేడుకలు ప్రేమాభిమానాల మధ్య ఘనంగా జరుపుకున్నారు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా మన ఊపిరి ఉన్నంతవరకు అమ్మను చిన్న చూపు చూడడం పట్టించుకోకపోవడం అవమానపరచడం వంటి ద్వారా అమ్మ మనస్సును కృంగదీయడం మానవధర్మం కాదన్నాడు. అమ్మ ఉన్నంతకాలం అనురాగానికి ఆప్యాయతకు మన ఊపిరి ఉన్నంత వరకు తోడుగా నీడగా అండగా ఉండాలని నర్సయ్య గౌడ్ అన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మైసమ్మ వేడుకలు



మల్లాపూర్ మే 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో వెంకటరావుపేట ట్రాక్టర్ల యూనియన్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో వా ల్కొండ మరిపెల్లి మైసమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాడిపంటలు పిల్లలు, పశువులు, చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఇది ప్రతి సంవత్సరం ఊరికి తొలి పండగ అని, వర్షాకాలానికి ముందే ఇలా మైసమ్మ ఉత్సవాలు జరుపుకోవడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయని వీళ్ళ నమ్మకం.శ్రీనివాస్ బోగా వెంకటేష్ కనుముల రాజు ముస్కే రాజేందర్ మరియు యూనియన్ డ్రైవర్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నేరడిగొండ జాతీయ రహదారిపై రోడ్డు పై ఘోర రోడ్డు ప్రమాదం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 11 :- నేరడిగొండ జాతీయ రహదారి పైన ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు తో ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారు మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న వెంకటేష్, అన్వేష్ లకు తీవ్రగాయాలవగా వారిని అంబులెన్స్ లో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్ అప్పటికే వెంకటేష్ మృతి చెందాడని ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



# నూతన దుకాణ సముదాయం అండ్ సువిద ఆశ్రమం ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్ తెలంగాణ పత్రిక)మే:-11 నిజామాబాద్ నగరంలోని ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన దుకాణ సముదాయం మరియు సువిద ఆశ్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సొంత ఇల్లు లేకుండా కిరాయి ఇళ్లలో నివసించే ఆర్యవైశ్య కుటుంబాలలో ఎవరైనా చనిపోతే వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంత్యక్రియల నుండి దశ దిన కర్మ వరకు ఉచితంగా సువిద ఆశ్రమం లో ఆశ్రయం కల్పించడం జరుగుతుందని అన్నారు. నూతన దుకాణ సముదయానికి మరియు సువిద ఆశ్రమం నిర్మాణానికి సహకరించిన ఆర్య వైశ్య పెద్దలను అభినందించారు. ఆర్య వైశ్యులు హిందూ ధర్మ రక్షణ, సేవ కార్యక్రమాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని వారు అఖంక్షించారు. భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా

యుద్ధపరిణామాల్లో భాగంగా ప్రతి ఒక్కరు భారత్ సైన్యానికి మనోధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని నిత్య పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు కొండా వీరశేఖర్ గుప్త, కాసుబ సంపత్ కుమార్ గుప్తా, కాపర్తి వెంకటేష్ గుప్తా, మామిడి రాజేందర్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్, ఇల్లందుల ప్రభాకర్,ఆర్య వైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఓం నారాయణ లోయ పై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వం అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలి- జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ వినతి పత్రం అందజేత-ఎల్ హెచ్ పి ఎస్ (లంబాడి హక్కుల పోరాట సంఘం) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

మహబూబాబాద్ మే11(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న 107, 110 సర్వే నెంబర్లలో 1.34 గుంటల తో పాటు గ్రీన్ ల్యాండ్, ప్రైవేట్ ల్యాండ్ అక్రమించుకున్న ఓం నారాయణ లోయ పై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 1000 కోట్లు విలువగల ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని. ఆదివారం జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ బృందం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ గత 4 నెల రోజుల నుండి మహబూబాబాద్ జిల్లాలో కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని హుస్సేన్ నాయక్ గారిని కోరారు.ప్రభుత్వ భూమిని అప్పనంగా దోచుకొని ప్రభుత్వాదాయానికి గండికొడుతూ నెలకు కోట్ల రూపాయలు దండుకుంటున్నాడని తెలిపారు.ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకుని ఆ భూమిలో గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని డిమాండ్ చేశారు....ఓం నారాయణ వెనుకల ఎంత పెద్ద శక్తి ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే



లేదని వారు తెలిపారు.....ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా ఈ విషయం పై చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని హుస్సేన్ నాయక్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ నేతలు రాందాస్ నాయక్, శంకర్ నాయక్,భీముడు,నాయక్,మోహన్ నాయక్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు అధైర్యపడవద్దు. అండగా నేను ఉంటా


### - తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి - రంగు మారినా, తడిసిన ధాన్యాన్ని కొంటాం- కేంద్రాల్లో అందుబాటులో టార్పాలిన్ కవర్లు.- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు






పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారంరోజున పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసాఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు. తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్లు చల్లితే ధాన్యం రంగు మారకుండా, గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని, రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని,తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని, ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి డైరెక్టర్లుమాజీ చైర్మన్ జడల సురేందర్ మార్కెట్ అధికారులుకాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్ నూగిల్ల మల్లయ్యబూతగడ్డ సంపత్ అమ్రేశ్ పాగాల శ్రీకాంత్ మసూద్ నదీంకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలురైతులు పాల్గొన్నారు.

# నరకయాతనను తలపిస్తున్న రోడ్లు. -ఆదమరిస్తే అంతే -చోద్యం చూస్తున్న అధికారులు






గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలో నిత్యం ప్రమాదాలు ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి రోడ్డు వెంట ప్రయాణించే వారికి నరకయాతన తప్పదనే చెప్పకనే చెప్పొచ్చు. గుండాల -గంగాపురం, ఆలేరు వయా జీడికల్ బండ కొత్తపల్లి ఇలా ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా మారింది అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడికైనా ప్రయాణం చేయాలన్న, వాహనాలు రావాలన్నా రోడ్లన్నీ కంకర తేలి ప్రమాదకరంగా మారాయి. తద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఎన్నికలు వస్తేనే తప్ప మండలం వైపు తొంగి కరువయ్యాడని నేతలు మారిన రోజులు గడిచిన అభివృద్ధి మాత్రం శూన్యమని పలుమార్లు ప్రజా ప్రతిని ధుల, అధికారులకు విన్నవించిన స్పందించే వారు ఎవరులేరని ఇటీవల మండలంలో జరిగిన ప్రమాదాల దృశ్య ఇకనైనా సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-11:పట్టణంలోని కోట మైసమ్మ సహిత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి జన్మదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిపించారు. వేద పండితులు ప్రవీణ్? మహరాజ్?, రోహిత్? శర్మ ఆధ్వర్యంలో తంతు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారం పిట్ల కృష్ణ మహరాజ్? హాజరయ్యారు. అంతేకాకుండా ఉదయం నుంచి భక్తులు అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పసుపులేటి సంధ్య, లక్ష్మి, గోపి కిషన్, భక్తులు లోకేష్, రుక్మిణి, కోనేటి కృష్ణ, జనార్దన్?, భీమ్?రావు, కుమార్, రాజేశ్వర్, కిషోర్, అక్షయ్, లింగం, గౌతమ్, బిల్ల విజయ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి-సాయన్న ) మే 11 తెలంగాణ పత్రిక :జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే 91829 58858 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీఓ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిచేస్తూ మృతిచెందిన రాములు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి



రాయికల్ మే 11(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలి ఏగోలపు రాములు ఉపాధి హామీ పని చేస్తూ మరణించిన కుటుంబాన్ని సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాయితి శంకర్ ,ప్రధాన కార్యదర్శి మెట్టు దాసు లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టంలో పేర్కొన్నట్లు అన్ని రకాల సౌకర్యాలు పని వద్ద ఏర్పాటు చేయాలని సరైన సౌకర్యాలు లేక అనారోగ్యానికి గురైనక కార్మికులు అనేక ఇబ్బంది పడే అవకాశం ఉందని అన్నారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏగోలపు రాములు అత్యంత దయనీయ పేదరికంలో ఉందని అతని కుటుంబానికి తక్షణమే ఆదుకుంటూ 10 లక్షల ఎక్స్ గ్రెసియా తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు . మరియు ఉపాధి హామీ చట్టంలో పేర్కొన్నట్లు నష్టపరిహారం అందించాలన వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ముక్కెర నరేష్ , చింతకుంట సాయికుమార్, నర్సయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్

పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక ) ఓదెల మండలంలో నిమానేరు వాగు నుంచి అనుమతి పత్రాలు లేకుండాఅక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా చట్టం ప్రకారం కఠిన చర్యలుతప్పవని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు



## కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృదినోత్సవ శుభాకాంక్షలు

### - అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు



సత్తుపల్లి, మే 11 (తెలంగాణ పత్రిక)అమ్మ లేకపోతే జననం లేదు, అమ్మ లేకపోతే గమనం లేదు, అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు, అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు, కంటిపాపలా కాపాడే ప్రతి ఒక అమ్మకి అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పార్టీ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ చింతా గోపాల్



సదాశివపేట, మే 11, (తెలంగాణ పత్రిక ) సదాశివపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ స్వగృహంలో 28వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా గోపాల్, సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, నసీర్, ఆకుల శివ, పిల్లిగుండ్ల వీరేశం, శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ , బరాడి శివ, రాజు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్



తెలంగాణ పత్రిక మిర్యాలగూడ మే 11: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం , పుట్టినరోజు సందర్భంగా స్వామి నక్షత్రం రోజున వాడపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మహా క్షేత్రంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సతీసమేతంగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బత్తుల మాధవి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సీసీ రోడ్లకు శంకుస్థాపన...





తల్లాడ, మే 11 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం, పినపాక గ్రామం లో ఎంపీ ల్యాండ్స్ నిధులు ద్వారా సీసీ రోడ్లు, సీఎస్ఆర్ నిధులు ద్వారా సీసీ రోడ్లు మొత్తం 3 రోడ్లు 15 లక్షలు రూపాయల సీసీ రోడ్లు కు ఆదివారం ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండల పినపాక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, ఎమ్మెల్యే, దయానంద్



తల్లాడ, మే 11 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం, నారాయణ పురం గ్రామం లో ఆదివారం జరిగిన కంచపోగు బాలరాజు, సునీత ల కుమార్తె వధువు చి. లావణ్య, వరుడు చి.అశోక్ వివాహ వేడుకలో ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం, నారాయణ పురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## సౌదీలో గాయపడ్డ సిరిసిల్ల బిడ్డకు కేటీఆర్ అండ

### - ఇండియాకు రప్పించి మెరుగైన వైద్యం చేయిస్తానని కుటుంబానికి హామీ



సిరిసిల్ల టౌన్ మే 11 (తెలంగాణ పత్రిక )జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మంద మహేష్ అక్కడ ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు ఆదివారం ఆదివారం మండపల్లి లో మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. కంపెనీ బస్సులో పనికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా మహేష్ తీవ్ర గాయాలతో అక్కడి జుబెల్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలిపారు. డబ్బులు లేక సరైన వైద్యం అందక మహేష్ పరిస్థితి విషమంగా మారుతోందని కేటీఆర్ కు విన్నవించారు. మహేష్ కుటుంబాన్ని కలిసిన కేటీఆర్ తాను అండగా ఉంటారని బాధ్యత తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. సౌదీలో చికిత్స పొందుతున్న మహేష్ తో వీడియో కాల్ లో మాట్లాడారు. అధైర్య పడొద్దు నాలుగైదు రోజుల్లోనే తన సొంత ఖర్చులతో ఇక్కడికి తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. ఆ వెంటనే సౌదీలో ఉన్న పార్టీ ప్రతినిధులు తెలిసిన వారిని జుబెల్ ఆసుపత్రికి పంపించి మహేష్ మహేష్ కు అండగా ఉండి సహాయ పడేలా చర్యలు తీసుకున్నారు. మహేష్ చికిత్సకు అవసరమైన వైద్య ఖర్చులు, విమాన ప్రయాణ ఖర్చులు తానే భరిస్తానని, అన్ని రకాలుగా ఆదుకుంటారని హామీ ఇచ్చారు. మంద మహేష్ స్వస్థలానికి వచ్చే ప్రక్రియలో అవసరమైన అధికారిక కార్యక్రమాల సమన్వయం కోసం తెలంగాణ ఎన్ ఆర్ ఐ శాఖ, విదేశాంగ శాఖ అధికారులకు కేటీఆర్ లేఖ రాశారు.

## బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం...

### - శిబిరముగింపు కార్యక్రమంలో సీఏ నిరంజన చారి, గాజుల రవీందర్, మధుసూదన్ రావు

కరీంనగర్ టౌన్, మే 11(తెలంగాణ పత్రిక)మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదం చేస్తుందని సి ఏ నిరంజనా చారి, బాల సంస్కార్ నిర్వాహకులు మధుసూదన్ రావు, ప్రధానవక్త గాజుల రవీందర్ తెలిపారు. ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని మాధవ నిలయంలో బాల సంస్కార్ 2025 వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ 10 రోజులపాటు జరిగిన బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న వివిధ అంశాలు, విషయాలు ఎంతగానోఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా ఆసనాలు, సూర్య నమస్కారం, దేశభక్తి పాటలు, సంస్కృతంలో స్వీయ పరిచయం , భజన, పిల్లల మధ్య సఖ్యత, జట్టు విధానం లాంటివి విద్యార్థులను ఉన్నత మార్గం వైపు నడిపిస్తాయన్నారు. ఏ దేశంలో లేని విధంగా మన భారతదేశంలో విద్యార్థుల అభివృద్ధిలో తల్లి పాత్ర కీలకంగా ఉంటుందని , తల్లి అంకితభావం గర్వకారణం లాంటిదన్నారు. ఉద్యోగుల కు తీరిక లేక నైతికతకు, విలువలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు విలువలు నైతికతను పెంపొందించడానికి తోడ్పాటును అందిస్తాయన్నారు. విలువలు అనేవి చెప్పడం ద్వారా రావని , గ్రహించడం ద్వారా ఎదుటివారిని చూసి అనుకరించడం ద్వారా అభివృద్ధిలోకి, ఉన్నత స్థితికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. తాతలనాటి తరతరాల, సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లితండ్రులు పిల్లలకు తెలియజేయాలని , విలువల గురించి చెప్పాలని తెలిపారు. మార్కులు కాదు , జ్ఞానం ముఖ్యమని, ఉన్నత చదువులు కాదు ఉన్నత విలువలు ముఖ్యమని చెప్పారు., ఐఐటీలు, విదేశాలకు వెళ్లాలని డబ్బుల సంపాదనలో పడి యంత్రాల వలె పనిచేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు కావలసిన జ్ఞాన సముపార్జన, ధార్మిక విలువలు పెంపొందించడానికి తగిన కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రస్తుత విధానాలు , వింత పోకడలు , పద్ధతులు మార్చుకోకపోతే యువతరం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమం లో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ పది రోజులు జరిగిన బాల సంస్కార్ శిబిరం వల్ల తమ పిల్లల్లో సత్ప్రవర్తన తీసుకువస్తుందని ఆశ ఉందన్నారు. పిల్లలకు కుటుంబ విలువల గురించి తెలియజేయడంసంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని మాతృహస్త భోజనంతో ముగించారు. ఇట్టి కార్యక్రమంలో నగర కార్యవాహ చామ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు



మల్లాపూర్ మే 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో శ్రీ స్తంభ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారి జయంతిని పురస్కరించుకొని అభిషేకం మరియు హెూమం నిర్వహించారు. దీని ద్వారా గ్రామంలోని పాడిపంటలు పశువులు పిల్లలు పెద్దలు అందరూ చల్లగా ఉండాలని గ్రామంలో వర్షాలు బాగా పడాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవిందుల విజయ్ ఆలయ కమిటీ చైర్మన్ తోట తిరుపతి మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి లో పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే, దయానంద్...



తల్లాడ, మే 11 (తెలంగాణ పత్రిక)మిట్టపల్లి గ్రామం లో పలు కుటుంబాలను ఆదివారం ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదం లో గాయపడిన మేడి నాని ని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. అనంతరం మిట్టపల్లి గ్రామం లో ఇటీవల గ్యాస్ ప్రమాదం లో మరణించిన వారి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం, మిట్టపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, దయానంద్



కల్లూరు, మే 11 (తెలంగాణ పత్రిక)కల్లూరు మేజర్ గ్రామంలో గల డిఎన్ పి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన టంగుటూరి రాంబాబు – యాదశ్రీ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు అవినాష్ – శ్రీలిఖిత లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిను కలవడానికి వెళ్ళిన మద్దిశెట్టి అండ్ టీమ్



సత్తుపల్లి, మే 11 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు, మూడు రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు అండ్ టీమ్ ఆదివారం విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని కలవడం కోసం ఉత్తరప్రదేశ్ బయల్దేరి వెళ్లారు. కావున నాలుగు రోజుల పాటు ఎవరు కూడా ఇంటికి వెళ్లడం గానీ, ఫోన్ చేయడం గానీ చేయొద్దని మనవి చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో జిల్లా అధ్యక్షులను సంప్రదించాలని మద్దిశెట్టి కోరారు.

## సహచర ఉద్యోగికి సతీమణికి ఆర్థిక సహాయం, రూ,32,000 అందజేశారు



గొల్లపల్లి మే 11(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలంలోని బిబి రాజు పల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన కీర్తిశేషులు రాసమల్ల తిరుపతి ఐదు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో అతని సహచర ఉద్యోగులు మరియు రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శులు శ్రీ వేముల ప్రకాష్,గందే రామయ్య జోగినిపల్లి సత్యనారాయణ రావు, ఏం సత్యనారాయణ రావు వీరయ్య, కొప్పుల లక్ష్మణ్ గుర్రాల రాజగోపాల్ రెడ్డి గుమ్ముల మల్లేశం దాసరి మల్లేశం, మీనయ్య కలిసి రూ. 32000/– అక్షరాల ముప్పది రెండు వేల రూపాయలు కీర్తిశేషులు తిరుపతి నివాసం లక్ష్మీపూర్ లో సతీమణికి అందజేశారు

# రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై మంత్రికి వినతి పత్రం...

రాయికల్ మే11 (తెలంగాణ ప్రతిక):
రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సి.హెచ్.సి నుండి గత 8 సంవత్సరాల క్రితం వైద్య విధాన పరిషత్ పరిధిలోకి చేర్చగా అందుకు తగ్గ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు కావలసిన సదుపాయాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మాజీమంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత,సిబ్బంది కేటాయింపు, పరికరాల ఏర్పాటు, భవన సదుపాయం,మౌలిక వసతులు, మరమ్మత్తులు వంటి సమస్యలపై మంత్రికి నాయకులు వివరించారు.రాయికల్ మున్సిపల్, మండల పరిధిలో పెరిగిన జనాభా కనుగుణంగా వైద్య సేవలు అందలేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వైద్య విధాన పరిషత్ పరిధి స్థాయికి తగ్గ హెూదా,వైద్య సేవలతోపాటు ఆస్పత్రికి నిధుల కేటాయింపు,ఆధునీకరణ చేపట్టాలని మంత్రికి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల



ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,ప్రసాద్,జలపతి,సాగర్,సంతోష్,బాలరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తోలుతే కఠిన చర్యలు..

**- పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్**

పినపాక, మే 11(తెలంగాణ పత్రిక)పినపాక మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, మట్టి రవాణా చేసినా, డంపింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, రెవిన్యూ అధికారి రమేష్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీస్‌శాఖ సహకారంతో దాడులు నిర్వహిస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా ఉండడానికి చెక్ పోస్ట్ లు పెట్టినా కూడా మండలంలో కొన్ని ప్రాంతాల్లో ఇసుక, మట్టిని ట్రాక్టర్ యజమానులు గుట్టు చప్పుడు కాకుండా తోలుతున్నారని సమాచారం అందింది అన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎమ్మార్వో నరేష్ తెలిపారు. అక్రమ రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్డీవో, మైనింగ్ అధికారుల అనుమతులు ఉన్నవారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి,



విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనుమతులు లేని వారు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పట్టా పొలాలు (భూములు) ఉన్నా కానీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నాలుగు చక్రాల వాహనం ఉన్నవారు కి తెల్ల రేషన్ కార్డు ఉంటే మాత్రం తీసివేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన వారు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పెళ్లికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

తెలంగాణ పత్రిక నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలం కేంద్రంలో కె.ఆర్.కె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చంద్రాయన్ పల్లి గ్రామవాసి కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు కోట్ల సురేష్ ,వివాహ మహెూత్సవానికి వేడుకలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిబి నెంబర్ ఠాగూర్ బాలాసింగ్ పాల్గొని నూతన వధువు వరుడుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య గౌడ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , మట్ట వెంకటయ్య,ఉప సర్పంచ్ సొప్పరి పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెలికేశ్వరం నారయ్య, శంకర్, గడ్డమీద శ్రీను, వెంకటేష్ వెంకటయ్య , వీరయ్య గౌడ్, బాలయ్య, విజయ్,ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు సొప్పరి వెంకటయ్య,



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోట్ల సురేష్ వధువు అనిత ను ఆశీర్వదించారు.

# 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- డబ్బికార్ మల్లేష్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 11:కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నివసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు.ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సిఐటియు జిల్లా సహాయ



కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమీడల పరుశురాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కుఎన్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి...

**- పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే కవ్వంపల్లి మొక్కుకోలు**

కరీంనగర్ టౌన్, మే 11(తెలంగాణ పత్రిక)మానకొండూర్ మండల కేంద్రమైన ఇల్లంతకుంట, రామోజీపేట గ్రామాల్లోని పెద్దమ్మ తల్లి గుళ్ళల్లో జరుగుతున్న పెద్దమ్మ- పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రానున్న వర్షాకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు చెప్పారు. గుడి పెద్దలు కోరిక మేరకు పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకట్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎలగందుల ప్రసాద్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, చిక్కుడు సత్యం, చొప్పరి భూమయ్య, బడుగు లింగంతో పాటు గుడి పెద్దలు పాల్గొన్నారు.అనంతరం పలు మండలాల్లో జరిగిన వివాహాది శుభకార్యాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.

# సత్య సాయి బాబా ఆలయంలో ఉచిత రక్తనాళా వైద్య శిబిరం

మెటుపల్లి, మే, 11,( తెలంగాణ పత్రిక )సత్య సాయి బాబా ఆలయంలో ఈరోజు సత్యసాయి సేవా సంస్థలు జగిత్యాల జిల్లా మరియు భారతదేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత రక్తనాళాల పరీక్షలునిర్వహించడం జరిగింది. మెట్పల్లి సత్య సాయిబాబా కన్వీనర్ ర్యాగల్ల ఏలేశ్వర్ మాట్లాడుతూ ఈ రక్తనాళాల పరీక్ష క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేదలకు ఎంతో ఉపయోగపడు తుందని ఈ ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా పరీక్షలు చేయడం జరిగిందని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమితి ద్వారా చాలా జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ర్యాగల్ల



వెలయేశ్వర్, సమితి కన్వీనర్ .శ్రీనివాస్,లక్ష్మణ్ గౌడ్, .శంకర్, .ఆనంద్, ప్రభు, పావని, విజయ శ్రీ, ఉమా, హర్షిని పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ...

సంగారెడ్డి మే 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... లక్ష్మి నరసింహ స్వామి జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణం శ్రీనగర్ లోని పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయం విద్యుత్ దీపాలతో శనివారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ గర్భగుడి తో పాటు చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు దేవాలయానికి వచ్చిన ప్రజలకు విద్యుపాలు ప్రత్యేక అలంకరణగా నిలిచాయి. స్వామి వారి జయంతి వేడుకలు ఆలయంలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు నాయికోటి రమేష్ కుమార్ తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకుంటే అన్ని బాధలు తొలగిపోతాయని గర్భగుడి పూజారి అందరికీ తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ఉంటే అంత జయమే కలుగుతుందని సంగారెడ్డి పట్టణవాసులందరికీ ఆయన తెలియజేయడం జరిగినది. స్వామివారి



జయంతి సందర్భంగా అందరూ ఆశీర్వాదం పొందాలని గుడిని కొత్తగా అలంకరణ చేయడం వల్ల స్వామివారికి అన్ని ప్రత్యేక దర్శనాలు ఉంటాయని వేడుకోవడం జరిగినది.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో లక్ష్మీనరసయ్య వారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో గత మూడు రోజుల నుండి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి అందులో భాగంగా నేడు వేద పండితులచే శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణా మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో హాజరయ్యారు కళ్యాణ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# హరిహర ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు

**- ఆనందం వ్యక్తపరిచిన తల్లిదండ్రులు..**

వీణవంక ప్రతినిధి, మే 11( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరి హర క్షేత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు పత్తి దేవేందర్ రెడ్డి మంచి ఆలోచనతో గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు చదువులో అభివృద్ధి చెందాలని మ్యాస్ టీచర్ ని పెట్టి ఒక నెల రోజులు మ్యాస్ ట్యూషన్ చెప్పించాలని ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల వరకు చెప్పించడం జరుగుతుంది.విద్యార్థులు వేసవి సెలవులలో బయట తిరగకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ మంచి ఆలోచనకు సంతోషం వ్యక్తం చేశారు.



# చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ కార్యక్రమం

గజ్వేల్ టౌన్, మే11,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామం లో చింత వెంకటేశం రమ్య నిరుపేద కుటుంబం వీరు గౌరారంలో ఓ ప్రైవేట్ కంపెనీ లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెలలో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక వెంకటేశం చనిపోవడం జరిగింది. అతనికి భార్య రమ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ఒకటవ తరగతి చదువుతున్నాడు. నిరుపేద పరిస్థితి వల్ల చెలిమి ఫౌండేషన్ దృష్టికి గుంటుకు శ్రీనివాస్ తెలుపగ చింత వెంకటేశం కుటుంబానికి ఆర్థిక భరోసాగా 3500 రూపాయల నిత్యావసర సరుకులు, 11500 రూపాయలు చెలిమి ఫౌండేషన్ మొత్తంగా 15000 రూపాయలు చెలిమి ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం జరిగిందని ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్,



ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, టెంటు నర్సింలు, ఇబ్రహీం, నాగపూరి రమేష్, గుర్రం తులసి దాస్, పిట్ల ఆంజనేయులు, జూపల్లి బాలకుమార్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు, చౌదర్ పల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగార్జునసాగర్ కు ప్రపంచ సుందరిలు రాక

**- డాగ్ స్కాడ్ బృందాల చే విస్తృత తనిఖీలు - జిల్లా పోలీసులు**

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిస్ వరల్డ్ 2025 భాగంగా నాగార్జున సాగర్ బుద్దవనం ని సందర్శించనున్న ప్రపంచ సుందరీమణుల రాకకోసం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా దృష్ట్యా బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగం.నాగార్జునసాగర్ లో దాదాపు 1000 మంది సిబ్బందితో పటిష్ఠ బందోదుస్తుకు ఏర్పాట్లు పూర్తి.ఎలాంటి అవాంచనీయా సంఘటనలు చోటు చేసుకోకుండా



ప్రత్యేక నిఘా ప్రపంచ సుందరీమణుల బుద్దవనం సందర్శన ప్రాంతాలలో డ్రోన్లు పై నిషేధంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

# రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది...

భారత సాయుధ బలగాలు కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలపైనే కాకుండా, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలోని కీలక సైనిక స్థావరాలపై కూడా దాడులు చేసి తమ పోరాట పటిమను చూపాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన ప్రకటన చేశారు. లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ కార్యక్రమం



గజ్వేల్ టౌన్, మే11,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామం లో చింత వెంకటేశం రమ్య నిరుపేద కుటుంబం వీరు గౌరారంలో ఓ ప్రైవేట్ కంపెనీ లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెలలో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక వెంకటేశం చనిపోవడం జరిగింది. అతనికి భార్య రమ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ఒకటవ తరగతి చదువుతున్నాడు. నిరుపేద పరిస్థితి వల్ల చెలిమి ఫౌండేషన్ దృష్టికి గుంటుకు శ్రీనివాస్ తెలుపగ చింత వెంకటేశం కుటుంబానికి ఆర్థిక భరోసాగా 3500 రూపాయల నిత్యావసర సరుకులు, 11500 రూపాయలు చెలిమి ఫౌండేషన్ మొత్తంగా 15000 రూపాయలు చెలిమి ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం జరిగిందని ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, టెంటు నర్సింలు, ఇబ్రహీం, నాగపూరి రమేష్, గుర్రం తులసి దాస్, పిట్ల ఆంజనేయులు, జూపల్లి బాలకుమార్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు, చౌదర్ పల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత పరీక్షలు...



**- ఖాతాలో వైద్య శిబిరం**
**- 200 మందికి దంత పరీక్షలు**
**- మందుల అందజేత**

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామంలో ఆదివారం సిద్దిపేట లోని శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎల్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో 200 మంది గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరికి తగిన మందులు అందించారు. అవసరమైన ఆరోగ్య సూచనలు సలహాలు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు , డాక్టర్ అరవింద్, బాలాజీ, పాల్గొని తగిన సూచనలు అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి చల్ల దశమంత రెడ్డి, ఉపసర్పంచి, గ్రామ పెద్దలు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఉచిత దంత వైద్య శిబిరాన్ని గ్రామంలో నిర్వహించినందుకు వైద్య సిబ్బందిని గ్రామస్తులు సన్మానించారు.

## రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక ) భారత్, పాక్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తయమ్యారు.అనుమానాస్పద వస్తువులను పరిశీలించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే పోలీసు అధికారులకు గానీ, 100కు గానీ సమాచారం అందించాలని వారు సూచించారు.అనంతరంపోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ జా డిసిపి పి కరుణాకర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఓదెల కొలనూరు పొత్కపల్లి రైల్వేస్టేషన్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంతో పాటు అన్ని ప్లాట్‌ఫామ్స్, ప్రవేశ మార్గాలను తనిఖీలు చేశారు. ప్రయాణికుల బ్యాగులు, సూటుకేసులతో పాటు వారి వద్ద ఉన్న లగేజీని డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉండేందుకు, ప్రయాణికుల భద్రత దృష్ట్యా తనిఖీలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎనిమిది కేంద్రాల్లో పాలిసెట్ నిర్వహణ...

**- ఈనెల 13న పాలిసెట్**
**- సిద్దిపేటలో ఐదు, గజ్వేల్ లో మూడు కేంద్రాలు**
**- పరీక్ష రాయనున్న 3801 మంది విద్యార్థులు**
**- నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదు**

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా, వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష (పాలిసెట్-2025) ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుండి నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు, సిద్దిపేట, గజ్వేల్ పాలిసెట్-2025 పరీక్ష కేంద్రాల సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్.కృష్ణారావు వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 3801 మంది అభ్యర్థులు పాలీసెట్- 2025 పరీక్ష రాస్తున్నారని తెలిపారు. వీరి కోసం జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని అయిదు పరీక్షా కేంద్రాలలో 2606 విద్యార్థులు గజ్వేల్ లోని మూడు పరీక్షా కేంద్రాలలో 1195 విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని చిన్నకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లో 500 మంది, పొన్నాలలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో 456 మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎ-కేంద్రంలో 600 మంది, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి-కేంద్రంలో 600 మంది, సిద్దిపేట రైతు బజార్ దగ్గరనున్న ప్రతిభ డిగ్రీ కళాశాలలో 450 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ లో 350 మంది, గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర హబ్)లో 400 మంది, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(బాలుర హబ్)లో 445 మంది పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ నెల 13 వ తేదీన పాలిసెట్- 2025 పరీక్షక రాసే అభ్యర్థులను పరీక్ష రోజు ఉదయం పది గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం పది గంటలకే పరీక్ష హాలుకు చేరుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ లో రెండు వైపులా



వివరాలను నింపి సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి పరీక్ష ప్రారంభమవుతుంది అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని చెప్పారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, హెచ్. బి పెన్సిల్, ఏరేజర్, బ్లూ లేదా బ్లాక్ ఇంక్ బాల్ పెన్ తప్పకుండా తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఇవ్వరని వివరించారు.

# రూ.1.8 కోట్లతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు

**- అంక్షాపూర్, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రాలలో ఏర్పాటు**
**- ఏడు గ్రామాలలో తీరిన లో వోల్టేజి సమస్య**
**- ఆదివారం పవర్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ**

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్, అంక్షాపూర్ గ్రామాలలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలలో రూ.1.80 కోట్లతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచారు. దీంతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని ఏడు గ్రామాలలో విద్యుత్ సమస్య తీరుతుంది. అంక్షాపూర్ లోని 33/11 విద్యుత్ ఉపకేంద్రంలో 3.15 మెగా వోల్ట్ ఆంపియర్ల(ఎంవీఏ) పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్, రాంపూర్ లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను బిగించారు. రూ.1.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన వీటిని సిద్దిపేట జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ చంద్రమోహన్ ఆదివారం ప్రారంభించారు. అంక్షాపూర్, నాగరాజుపల్లి, ఖానాపూర్, రాంపూర్, పాలమాకుల, జేపీ తాండా, మగ్దుంపూర్ గ్రామాలలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండుకు అనుగుణంగా విద్యుత్ అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో 3.15 ఎంవీఏ, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో అంక్షాపూర్, ఖానాపూర్, నాగరాజుపల్లి విద్యుత్ ఫీడర్లు ఉన్నాయి. వీటి కింద గృహ, గృహేతర విద్యుత్ కనెక్షన్లు 791, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 825 ఉన్నాయి. రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో పాలమాకుల, మగ్దుంపూర్, రాంపూర్, జెపి తాండా, పారిశ్రామిక విద్యుత్ ఫీడర్లు ఉన్నాయి. వీటి పరిధిలో గృహ, గృహేతర విద్యుత్ కనెక్షన్లు 2,056, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 1590 ఉన్నాయి. వ్యవసాయ విస్తీర్ణం, వ్యవసాయ బోర్లు పెరగడంతో పాటు గృహ గృహేతర అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది. దీంతో విద్యుత్ ఉపకేంద్రాలలోని పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం సరిపోడం లేదు. ఫలితంగా లో వోల్టేజి ఏర్పడి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం విద్యుత్ సిబ్బందికి కష్టంగా మారింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల పొలాలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా తయారయింది. రాబోయే రోజుల్లో లో వోల్టేజీని, విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నివారించడానికి పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు అనివార్యం అయింది. ఈ రెండు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఏర్పడుతున్న విద్యుత్ సమస్యపై టీజీఎస్పీడీసీఎల్ ఏడీఈ సుధాకర రెడ్డి, స్థానిక ఏఈ మారుతి కలిసి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను డీఈ, ఎస్ఈ ల దృష్టికి తీసుకు వెళ్లారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంట్లో భాగంగానే రెండు విద్యుత్ ఉప కేంద్రాలలో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొంది విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. దీంతో అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రానికి రూ.80 లక్షలతో ఐదు ఎంవీఏల



పవర్ ట్రాన్స్ ఫార్మర్, రాంపూర్ ఉప కేంద్రానికి రూ.ఒక కోటితో ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయ్యాయి. దీంతో అంక్షాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో 3.15 ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను, రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో ఐదు ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో నూతనంగా మంజూరైన ఎనిమిది ఎంవీఏల పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ఆదివారం బిగించినట్లు టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రమోహన్ తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్లు పెరుగుతున్న విద్యుత్ భారాన్ని తట్టుకుంటాయని డీఈ రామచంద్రయ్య చెప్పారు. ఏడీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ మారుతి, లైన్ మెన్ సంపత్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచినందుకు మగ్దుంపూర్, రాంపూర్, అంక్షాపూర్, ఖానాపూర్ గ్రామాల రైతులు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# సాయిధ పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర

**- సీపీఐ పార్టీతోనే ప్రజా సమస్యల పరిష్కారం**
**- కుల, మతాలను రెచ్చగొడుతున్న మతోన్మాద బీజేపీ**
**-సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**
**- ఆకునూరులో సిపిఐ భారీ ర్యాలీ బహిరంగ సభ**

చేర్యాల ప్రతినిధి మే 11 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, స్వతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిన ఘనత సీపీఐకే దక్కిందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సీపీఐ ఆకునూరు గ్రామ శాఖ 5వ మహాసభ సందర్భంగా ఆదివారం గ్రామంలోని అంగడి బజారు నుండి కచ్చిరు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ సీపీఐ జెండాను జిల్లా కార్యదర్శి మంద పవన్ ఎగురవేశారు. అనంతరం గౌడ కమిటీ హాల్ లో నిర్వహించిన సభకు సీపీఐ మండల కార్యదర్శి అందె అశోక్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ,1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ కార్మిక, కర్షకుల పక్షపాతి పార్టీగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షలు ఎకరాల భూములను పేదలకు వంచి 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే దక్కిందన్నారు. ఈ భారతదేశానికి సంపూర్ణమైన స్వాతంత్ర్యం కావాలని ఆ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జాతీయస్థాయిలో ఒకే మాట ఒకే బాటగా అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించి జైలు జీవితాలు అక్రమ కేసులను సైతం లెక్కచేయకుండా




రాష్ట్రం వచ్చేంతవరకు పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినానికై కార్మికులు చేసిన పోరాటంలో ప్రాణాలు అర్పించి వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండా అని అన్నారు. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4 కోడ్ లుగా చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మత కల్లోలను సృష్టిస్తూ మోడీ చేస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను శ్రామిక వర్గం త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చేర్యాల మండల కార్యదర్శి అందే అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, పోషబోయిన పరమశేఖర్, కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేశం, మీనుగు బాలరాజు, అమరగొండ నర్సింహులు, బూర్గుల వీరయ్య, తోకల వెంకటేష్ యాదవ్, దొమ్మాట వినయ్, ఎర్ర అశోక్, నంగి అనిల్, కల్లెం రాములు, బురా సీతారాములు, గుడిసె మల్లేశం, కోయినేని యాదయ్య, కోయినేని మహేందర్, కోయినేని వినయ్, కడారి రాజు, బోయిని నర్సయ్య, కోయినేని కనకయ్య, పుల్లని ప్రకాశం, రాజు, భాస్కర్, మహేష్, సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.



# రేబర్తిలో జోరందుకున్న బడి బాట కార్యక్రమం...

మద్దూర్ మే 11 (తెలంగాణ ప్రతినిధి) మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో డ్రాప్ అవుట్ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులనుఎన్రోల్మెంట్ చేయాలనేటువంటి సంకల్పంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి అడ్మిషన్లు చేయించడం జరుగుతు%శీ%దిబడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనేటువంటి దృఢ సంకల్పంతో రేబర్తిలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బృందాలుగా విద్యార్థులను చేర్పించడంలో దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతా ఉన్నది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల పంపిస్తున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నందున అట్టి సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు మంచి విద్యా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఉపాధ్యాయులు భాకి. చంద్ర భాను, జే సంపత్ కుమార్, ఎండి రఫత్ ఉమర్,పి ప్రశాంత్ ,ఆఫీస్ సబార్డినేట్ నసురుద్దీన్ విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని తెలియజేశారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



సంగారెడ్డి మే 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని సంతోష్ నగర్ కాలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సుదర్శన చార్యుల తల్లి అండాలమ్మ ఇటీవల మృతి చెందింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షుడు జగ్గారెడ్డి, టీజీఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి వారి కుటుంబాన్ని శనివారం రాత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. మల్కాపూర్ కాంగ్రెస్ నాయకులు ఇతర సిబ్బంది అందరూ పిసిసి అధ్యక్షులకు కలవడం జరిగినది.

## ఏళ్లు గడుస్తున్న పూర్తికాని రోడ్డు విస్తరణ పనులు..



**- దుమ్ము ధూళితో నరకం అనుభవిస్తున్న వాహనదారులు..**

వీణవంక ప్రతినిధి,మే 11( తెలంగాణ) వీణవంక మండల కేంద్రంలో ఏండ్లుగా జరుగుతున్న జమ్మికుంట- కరీంనగర్ రోడ్డు విస్తరణ పనులు, సకాలంలో పూర్తికాక, వేసవికాలంలో దుమ్ము ధూళితో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. వీణవంక నుండి నర్సింగాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పనులు రెండు సంవత్సరాలు కావస్తున్న కిలోమీటర్ పనులను, కాంట్రాక్టర్ జాప్యంతో పనులు నిలిచిపోయాయని, వీణవంక మండల కేంద్రం లో ఒక్కవైపు పాక్షికంగా పూర్తి కాగా, మరో వైపు పనులు నిలిపి వేయటం తో వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇక్కట్లను ఎదురుకొట్టున్నారు. ఆలాగే వీణవంక బస్టాండ్ నుండి నర్సింగాపూర్ వరకు,రెండు వైపుల కంకర పోసి వదలడంతో, కనీసం వాటర్ కొట్టడం మర్చిపోవటంతో ఎండలో వాహనాల రాకపోకలతో తీవ్ర దుమ్ము,దూళి తో వాహనదారులు అనారోగ్యన బారిన పడుతూ, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు మేల్కొని, రోడ్డు పనులు ప్రారంభం చేయాలనీ,వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## కన్నుల పండుగగా పెద్దమ్మ జాతర



ఇల్లంతకుంట మే 11 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ జాతర మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పోచమ్మ బోనాలు, శనివారం సాయంకాలం మహిళలు బోనాలు ఎత్తుకొని పెద్దమ్మ ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం జరుగగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రానున్న వర్షాకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు చెప్పారు. గుడి పెద్దలు కోరిక మేరకు పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటట్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎలగందుల ప్రసాద్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, చిక్కుడు సత్యం, చొప్పరి భూమయ్య, బడుగు లింగంతో పాటు గుడి పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం...

చేర్యాల, మే11 (తెలంగాణ పత్రిక ) మండలంలోని వీరన్నపేట గ్రామంలోవెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఆలయ నిర్వాహకులు మొగుళ్ళ సుధాకర్ రెడ్డి - నందిత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల పర్వంలో వైష్ణవ పాంచరాత్రాగమశాస్త్రానుసారం నిర్వహించిన లక్ష్మీ నరసింహుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తజనం భక్తి పారవశ్యంతో పులకించారు. సుధాకర్ రెడ్డి- నందిత దంపతులు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. గజవాహనరూఢుడై పెళ్లికొడుకుగా ముస్తాబైన నరసింహుడిని, రత్న ఖచిత స్వర్ణాభరణాలు ధరించి ముత్యాల పల్లకిలో వేంచేసిన వధువు క్షీర సముద్ర తనయ లక్ష్మీ అమ్మవారిని కళ్యాణ మండపంలో ఆసీనులు చేసి ఆలయ అర్చకులు ధనుంజయ్ శర్మ, గ్రామ పురోహితులు మరుమాముల నటరాజ శర్మ,పవన్ శర్మ, సంపత్ ఆచార్య అర్చక పండిత బృందం పాంచరాత్రాగమశాస్త్రానుసారం కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం తలంబ్ర ధారణ ఘట్టం సాగింది. స్వామివారి కల్యాణ ఘట్టాన్ని వీక్షించిన భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అర్చక బృందం కళ్యాణమూర్తులైన లక్ష్మీనరసింహులకు మంగళ నీరాజనాలు, ఆశీర్వచనాలు అందించాక మాడవీధుల్లో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. కళ్యాణోత్సవంతో ఒకటైన



స్వామి అమ్మవార్లు ప్రసన్నమూర్తులై భక్తులకు తమ దర్శనంతో అనుగ్రహించారు. తిరువీధుల్లో ఊరేగాక స్వామి అమ్మవారు తిరిగి ఆలయం చేరుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు.

# ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయం...

**- కేడం లింగమూర్తి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్**

హుస్నాబాద్ ప్రతినిధి మే 11 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని మత్స్య కార్మిక సంఘ భవనంలో బిగ్ టీవీ మరియు ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవేణి రమేష్ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం నుండే మెడికల్ క్యాంపు కు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వందకు పైగా క్యాంపుకు తరలివచ్చి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శేష శైలజ, ఆంకాలజీ డాక్టర్లు హరీష్ ధార, శ్రీనివాస తేజస్విని, గ్యాస్ట్రో సర్జికల్ డాక్టర్ ముక్తేశ్వర్ నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సేవలను హుస్నాబాద్ కు తీసుకొచ్చి సేవలు అందించడం అభినందనీయమని, కరోనా తర్వాత ప్రజల ఆరోగ్య పరిస్థితులు పూర్తిగా మారాయని, ఆరోగ్య పరీక్షలు పట్టణాల కెళ్ళి పరీక్షలు చేయించుకోవడం హుస్నాబాద్ లాంటి కరువు ప్రాంతాల్లోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధంగా ఉచిత వైద్య సేవలను ప్రజల దగ్గరికి తీసుకొచ్చి మూడుసార్లు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి పట్టణ ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా సేవలు అందిస్తున్నందుకు బిగ్ టీవీ యాజమాన్యానికి, సహకరించిన డాక్టర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు భత్తుల శంకర్ బాబు, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, నాయకులు కోమటి సత్యనారాయణ, ఎండి హసన్, సావుల రాజయ్య, బూరుగు కృష్ణస్వామి,అనంతస్వామి, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేంద్ర చారి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం...

**- మ్యాక్స్ ఐ కేర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్, బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి సౌజన్యంతో బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వాహణ.**

**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**

దుబ్బాక ప్రతినిధి, మే11(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పోతరెడ్డిపేట గ్రామంలో ఆదివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంబించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్ఆర్ఐ కన్వీనర్ మద్దుల గాల్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ బిగ్ టివి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్, బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు.గ్రామీణ



ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పేషెంట్లు హాజరై కంటి సమస్యలను డాక్టర్లకు చూపించుకోవడం జరిగిందని అనంతరం అవసరమైన పేషెంట్లకు కంటి అద్దాలు, ఐ డ్రాప్స్ తక్షణమే అందజేయడం జరిగిందని తెలిపారు.12 మంది పేషెంట్లకు ఆపరేషన్ అవసరమని వారికి కామారెడ్డి లోని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు



ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరీ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, మహమ్మద్ హైమద్, మ్యాదరి కిషోర్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేర్పల్లి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెగూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం- లిమ్స్ హాస్పిటల్ సేవలు అభినందనీయం

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా డాక్టర్ రామ్ రాజ్ చేపట్టిన సేవా కార్యక్రమానికి విశేష స్పందన**

చెగూర్, నందిగామ మండలం, మే 11(తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలానికి చెందిన చెగూర్ గ్రామంలో ఆదివారం ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమం చోటు చేసుకుంది. బిగ్ టీవీ, లిమ్స్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్, చేపట్టిన ఈ వైద్య శిబిరం ఆదర్శప్రాయంగా నిలిచింది. ప్రభుత్వం తరఫున వీరి సేవలకు అవసరమైన అన్ని విధాల సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం," అని అన్నారు. అనంతరం డాక్టర్ రామ్ రాజ్‌ను శాలువాతో సత్కరించి, ఆయన సేవలను



అభినందించారు.డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, "పల్లె ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. ఈ శిబిరం ద్వారా జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి, దంత వైద్యం, బీపీ, షుగర్, ఈసీజీ వంటి విభాగాల్లో నిపుణుల సేవలు అందించాం. ప్రజలు తమ ఆరోగ్యంపై అజాగ్రత్తగా ఉండకూడదు. నిరంతరంగా వైద్య సలహాలు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలి" అని తెలిపారు.ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య



సేవలు పొందారు. మందులు ఉచితంగా పంపిణీ చేయడమే కాక, ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యకలాపాలు కూడా నిర్వహించబడ్డాయి.ప్రజలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, "ఇలాంటి శిబిరాలు పల్లెల్లో నిర్వహించడం ఎంతో మేలైన చర్య. డాక్టర్ రామ్ రాజ్,సిబ్బంది అందించిన సేవలు అభినందనీయం," అని పేర్కొన్నారు. గ్రామ యువత, వాలంటీర్లు, నాయకులు సమష్టిగా ఈ శిబిరం విజయవంతం కావడానికి కృషి చేశారు.

# బిగ్ టివి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

గంగాధర మే 11 (తెలంగాణ పత్రిక) :బిగ్ టివి వారి ఆధ్వర్యంలోతాజా,మాజి సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి సహకారంతో గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్ రైజ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో వివిధ రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు వైద్యులు షుగర్,బీపీ,ఈసీజి లాంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . అనంతరం తాజా,మాజి సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిగ్ టివి వారి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గట్టుబూత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్, స్టార్ ఉమెన్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు , సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణహిత చేవెళ్ల పునర్ ప్రారంభంతో సంబరాలు జరుపుకుంటున్న రైతులు కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, మే 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డిపట్టణ కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్ వద్ద జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు. గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి.ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూరైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యంరైతుల పక్షపాతి షబ్బీర్ అలీ ప్యాకేజీ పనులపై సమీక్ష హర్షణీయం జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు హర్షణీయమని అన్నారు నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు.జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం భూసేకరణ , తదితర బిల్లుల చెల్లింపు కోసం 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకం పై రైతుల ఆశలు చిగురిస్తున్నాయనిజిల్లా సస్యశ్యామలంగా మారుతుందని ఆ ఘనత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బద్దం ఇంద్రకరణ్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు. కామారెడ్డి మండలా ధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి. ఎన్ఎస్ఈ జిల్లా అధ్యక్షులు ఐరేనీ సందీప్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుదర్శన్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్.మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు



సిరాజుద్దీన్. బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్. కారంగుల అశోక్ రెడ్డి. దేవరాజ గౌడ్ లక్కపతిని గంగాధర్ మాజీ సర్పంచులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా...



మందమర్రి టౌన్ మే 11 (తెలంగాణ పత్రిక మందమర్రి పట్టణంలోని,ఊరు రామకృష్ణాపూర్,రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి, దేవాలయంలో లక్ష్మీనరసింహస్వామి,జయంతి సందర్భంగా దేవాలయ అర్చకులు శ్రీ సముద్రాల సంతోష్, ఆచార్య పంచామృతాలతో అభిషేకం కళ్యాణము నిర్వహించడం, జరిగినది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం, జరిగినది అనంతరము అన్నదాన కార్యక్రమం,నిర్వహించడం జరిగింది,

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థి సంచలన వాఖ్యలు



చందుర్తి మండలం,తెలంగాణ పత్రిక, మే 11.కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,వేముల బాలయ్య,బొమ్మ సురేష్, ఏనుగు ఆదిరెడ్డి,ఎర్రోజు మోహన్ చారి,కంచర్ల గంగచారి,సామ కవిత, మరుపాక భారతి, శైలజ, నర్మద, అరుణ, రత్న కుమారి,రాజేశ్వరి లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా చందుర్తి మండలానికి చెందిన తెలంగాణ దిన పత్రిక విలేకరి మాట్లాడుతూ, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో చదవకపోతే నేను నక్సలైట్ ను అయ్యేవాడినని సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీ శిశు మందిర్ విద్యాబుద్ధులు నేర్పింది క్రమశిక్షణ నేర్పింది అంటూ చెప్పుకొచ్చారు. నన్ను మంచి మార్గంలో నడిపించిందాంటూ, తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రకాష్ రెడ్డి మౌనిక లకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే11): ఎల్ఐసి ఎం డి ఆర్ టి ఏజెంట్ కేర్ సీనియర్ హెల్త్ ప్లానర్ ,రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి సాయి ప్రకాష్ రెడ్డి మౌనిక లకు పెళ్లిరోజు పురస్కరించుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృ దినోత్సవం పురస్కరించుకొని సాయి ప్రకాష్ రెడ్డి వాళ్ళ అమ్మ హైమావతి గారికి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాయి ప్రకాష్ వాళ్ళ అమ్మ హైమావతి గారికి పిల్లలు చిన్నతనంలోనే భర్త చనిపోయారు. అయినా ఒకపక్క బాధను దిగమింగుకొని మరో పక్క బాధ్యతలు చేపట్టి రైతుగా మారి వ్యవసాయం చేశారు. మరోపక్క ఇద్దరు పిల్లలను ప్రయోజకులను చేశారు దాంట్లో ఒకళ్ళు సాయి ప్రకాష్ రెడ్డి తను ఒక ప్రముఖ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. మరొకరు ప్రణీత్ రెడ్డి తను ఎమ్మెస్ చేయటానికి అమెరికా వెళ్లారు. ఎంతో మంది తల్లులకు హైమావతి ఆదర్శంగా నిలిచారు.చదువు ఒక వ్యక్తి జీవితాన్ని మార్చి వేస్తుందని సిద్ధాంతాన్ని నమ్మి అదే ఫాలో అవుతున్నారు.ఆరికాయలపాడు గ్రామంలో అందరికీ చదువు విలువను తెలియజేస్తూ ఆ చదువు వల్ల పేదరికం పోయి కుటుంబ రూపురేఖలు మారిపోతాయి.జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లొచ్చు అన్న సిద్ధాంతంతో అందరికీ చదువు విలువను చదువుకోవాలని ప్రోత్సహిస్తున్నారు అని తెలియజేశారు.అమ్మ పదంలోనే ఓ అర్థం, ఓ అనుభూతి, ఓ జీవితం దాగి ఉంది. అమ్మ అనేది కేవలం ఒక పదం కాదు, అది ప్రపంచంలోని ప్రతి మనిషి జీవితానికి మూలస్తంభం. ఆమె ప్రేమ, సేవ, త్యాగం అన్నీ నిర్వచనాలకు అతీతం.చిన్నతనం నుంచి ఎదిగే వరకూ మన జీవితాన్ని తీర్చిదిద్దే తొలి గురువు అమ్మ. ముద్దు మాటలు చెప్పి నడక నేర్పే అమ్మే, జీవిత మార్గం సరిగ్గా సాగేందుకు బుద్ధి నేర్పే గురువుగా మారుతుంది. బాధలో ఓదార్పు, ఆనందం అన్నీ అమ్మే.ఆమె త్యాగం ఎలా వర్ణించగలుగుతాం? ఆమె తన అవసరాలను పక్కన పెట్టి, మన అవసరాలకు ప్రాధాన్యం ఇస్తుంది. నిద్ర లేకుండానే రాత్రిపూట మేలుకుని మన బాగోగులు చూసే ఆ శక్తి ఎక్కడినుంచి వస్తుందో తెలీదు, కాని అది అద్భుతం.ఈ ఆధునిక యుగంలో, మహిళలు పని ప్రదేశాల్లో కూడా ఉత్తమ ప్రదర్శన ఇస్తూ, ఇంటిలోనూ అమ్మగా తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ రెండు పాత్రల మధ్య సమతౌల్యం నిలబెట్టడం చాలా పెద్ద కళ.అమ్మల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆమె ప్రతిరూపమే దేవత. ప్రతి మే నెల రెండవ



ఆదివారం 'మదర్స్ డే' జరుపుకుంటాం. కానీ, ఒక్క రోజుకే కాకుండా ప్రతిరోజూ ఆమెకు కృతజ్ఞతలు చెప్పడమే నిజమైన గౌరవంఅమ్మను ప్రేమించండి, గౌరవించండి. ఆమె సంతోషమే మన కుటుంబానికీ, సమాజానికీ మేలు. ఎందుకంటే "అమ్మ ఉన్న చోటే స్వర్గం." ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు, బట్టు హనుమంత రెడ్డి ఎలుగోటి నరేందర్ రెడ్డి, ఎలుగోటి అశోక్ రెడ్డి , ఎలుగోటి నరసింహారెడ్డి,ఎలుగోటి జానిరెడ్డి, ఎలుగోటి రాజశేఖర్ రెడ్డి ఎలుగోటి సైదిరెడ్డి మరికొంతమంది పాల్గొన్నారు

# దోమకొండలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...

కామారెడ్డి, మే 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) స్నేహానికన్న మిన్న లోకాన లేదురా... అనే పాటను నిజం చేస్తూ 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక ద్వారా ఒక్కచోట చేరి సందడి చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1994-95 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు నేటికీ ఎక్కడెక్కడో స్థిరపడగా 30 ఏళ్ల అపూర్వ కలయిక ద్వారా వారందరూ ఒకచోట చేరారు. పూర్వ విద్యార్థుల కమిటీ నిర్వాహకుడు నాగారపు శేఖర్ , వారి మిత్రబృందం సహకారంతో వీరంతా ఆదివారం దోమకొండ మండలం పెద్దమ్మ గుడి ఆవరణలో గల ఫంక్షన్ హాల్లో కలసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను తలచుంటూ చిన్న పిల్లల్లా మారి సందడి చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి హుషారుగా వారందరూ పాల్గొన్నారు. వీరిలో చాలా మంది వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నతంగా రాణించారు. ప్రభుత్వ ఉద్యోగాలను సాధించినవారు కూడా ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా తమకు చిన్నపుడు విద్యాబుద్దులు నేర్పిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పండరినాథ్ కు పూలమాల వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పండరినాథ్ మాట్లాడుతూ, 30 సంవత్సరాల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకొని కార్యక్రమాన్ని పిలిచిన విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు జీవితంలో తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ గురువులు నేర్పిన విద్యతోనే తాము నేడు ఈ స్థానంలో ఉన్నామని గర్వంగా తెలిపారు. తమ బ్యాచ్కు చెందిన నలుగురు మిత్రులను కోల్పోవడం



జరిగిందని వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా తాము చదివిన పాఠశాలలోని బాగా చదివే విద్యార్థులకు తమ బ్యాచ్ గుర్తుగా అవార్డు రూపంలో గానీ, నగదు రూపంలో గానీ వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బొమ్మరి శ్రీనివాస్, పాలకుర్తి శేఖర్, డాక్టర్ సునీల్ కుమార్, మాల బోయిన రాజు, కె. రమేష్, పి శ్రీనివాస్, సిరిమంచి నర్సింలుతో పాటు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో ఘనంగా వీల్స్ ఫర్ వింగ్స్ కార్యక్రమం

ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధిఈ రోజు ఖమ్మం జిల్లా అటవీ అధికారుల ఆధ్వర్యంలో "వీల్స్ ఫర్ వింగ్స్" పేరుతో సైకిల్ రైడింగ్ నిర్వహించబడింది. ఈ రైడింగ్ ఉదయం ఏడు గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్ నుండి ప్రారంభమై, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు (మొత్తం పది కిలోమీటర్లు) కోన సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ , ఐ పీ ఎస్, మరియు జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ , ఐ ఎఫ్ ఎస్ తదిదర్లు పాల్గొన్నారు. అలాగే ఎఫ్ డీ ఓ మంజుల , ఖమ్మం ఎఫ్ ఆర్ ఓ నాగేశ్వరరావు , ఖమ్మం రేంజ్, డివిజన్ సిబ్బంది, డాక్టర్లు, ఎమ్మార్వోలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు తదితరులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ రైడింగ్ లో "%ూ% బౌల్ ఆఫ్ వాటర్ - సేవ్ వింగ్స్" అనే నినాదంతో వేసవి కాలంలో పక్షులకు నీటిని అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించబడింది.అలాగే సేవ్ ఫారెస్ట్ %-% సేవ్ నేషన్, సేవ్ వాటర్ %-% సేవ్ ప్లాంట్ వంటి పర్యావరణ సంబంధిత సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయబడింది.సైకిల్ రైడర్స్ స్వయంగా మట్టి గిన్నెలు కొనుగోలు చేసి,




వాటిని పక్షులకు నీరు అందించేందుకు అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. పాల్గొన్న ప్రతి సైకిల్ రైడర్‌కు ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేయబడ్డాయి.అంతేకాకుండా, ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల కోసం వన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ మే ఆరు నుండి పదకుండు వరకు నిర్వహించబడింది. ఈ క్యాంపులో ట్రెక్కింగ్, మొక్కల , , పెంపకం, పర్యావరణ అవగాహన, సైక్లింగ్, యోగా వంటి కార్యక్రమ. క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరిగింది

# ముగిసిన ఉచిత పాలిసెట్ శిక్షణ...

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వారం రోజులుగా జరుగుతున్న పాలిసెట్-2025 స్వల్పకాల ఉచిత శిక్షణ ఆదివారం ముగిసింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక పాలిటెక్నిక్ లో ఆ కళాశాల అధ్యాపకులు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పాలిసెట్ పరీక్ష విధానం వివరించారు. ప్రశ్నల సరళిని అర్థమయ్యేలా చెప్పారు. పాలిసెట్ పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీసు చేయించారు. పాలిసెట్ నమూనా పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ కళాశాల చుట్టుపక్కల గ్రామాలలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు సిద్దిపేట, గజ్వేల్, గంభీరావుపేట తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరై ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నారు. వేసవికాలం కావడం వల్ల ఉచిత శిక్షణకు హాజరైన విద్యార్థులకు మజ్జిగ, పళ్ళను అందించారు. పరీక్షకు సంబంధించి వివిధ



సబ్జెక్టుల మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ పాలిసెట్-2025 కు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. శిక్షణ నిర్వహించిన భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు కవిత, ఇతర సిబ్బందిని అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ అ'పూర్వ' సమ్మేళనం

నంగునూరు,మే 11(తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. 2001-02 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ



ఆత్మీయ సమ్మేళనంలో పాతిక సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

# సంగారెడ్డిలో యువకుడి హత్య...

సంగారెడ్డి మే 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి పట్టణంలో ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ కథనం ప్రకారం. పట్టణంలోని రాజు పార్కులో శనివారం ఉదయం మృతదేహం లభిమైంది. పట్టణ పరిధిలోని కిష్టయ్య గూడెం కు చెందిన రాజుగా గుర్తించారు మృతుని శరీరంపై గాయాలు ఉండడంతో హత్య చేసి ఇక్కడ పడేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన విషయాలు ఇంకా తెలియవలసి ఉంది కాబట్టి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

# కేదార్ నాథ్ లో అన్న ప్రసాద వితరణ... సిద్దిపేటకు గర్వకారణం





### - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):అన్న ప్రసాద ితరణ ద్వారా సిద్దిపేట ఘనతను కేదార్ నాథ్ వరకు వెళ్లిందని, ది సిద్దిపేటకు గర్వకారణం అని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే న్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం కేదార్ నాథ్ సేవా సమితి భ్యులను, అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న వారిని ఆదివారం న్మానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవగా భావించి కేదార్ నాథ్ వచ్చే భక్తులకు పేట కేదార్ నాథ్ సేవా సమితి అన్న దానం వేయడం గొప్ప విషయం అన్నారు. ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా, మంచు కొండల్లో చేసే సేవ వెలకట్ట లేనిదన్నారు. కేదార్ నాథ్ లో అన్నదానం ఎల్లప్పుడు కొనసాగాలని ఆకాంక్షించారు. దీనికి తన సంపూర్ణ సహాయ సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు ఉన్నారు..

# కల్కి భగవతి భగవానుల ఆలయంలో శ్రీ శక్తి వరం కార్యక్రమం

### - మహిళలకు మార్గ నిర్దేశం చేసిన శ్రీ ప్రణయ దాసాజీ



కామారెడ్డి ,మే 11 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయంలో ఈ రోజు మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ శక్తి వరం అనే కార్యక్రమాన్ని శ్రీ ప్రణయ దాసాజీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ ప్రణయ దాసాజీ మార్గ నిర్దేశనం చేస్తూ మహిళలలో దాగి ఉన్న శక్తిని జాగ్రత్తపరిచి మహిళలకు ఆరోగ్యం ఐశ్వర్యం బాంధవ్యాలకు సఖ్యత సౌభాగ్యం సవాళ్లను ఎదుర్కోవడం నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం నిర్ణయాలను తీసుకునే శక్తిని పెంపొందించుకోవడం వంటి అనేక అంశాలలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల అనుగ్రహంతో వారందరికీ మార్గ నిర్దేశం చేసి ఆనంద స్థితిని ఉన్నత చైతన్య స్థితిని మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం మహిళలు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని ఉపయోగించుకుని జీవితంలో సంతోషాన్ని అమ్మ భగవానుల అనుగ్రహంతో పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంధు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి



ర్సంపేట మే 11 (తెలంగాణ పత్రిక) ఈనెల 20న జరిగే దేశవ్యాప్త ామీణ బందును జయప్రదం చేయండి వాల్ పోస్టర్ ఆవిష్కరణ ందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి ాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు ేయాలని 45వ లేబర్ సదస్సు సిఫార్సు చేస్తూ మేరకు కనీస వేతనం 6000ఇవ్వాలన్నారు గతంలో రైతాంగానికి లికిత పూర్వకంగా ామీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేంద్ర ప్రభుత్వం ్వామినాథ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చును సి-2కు 0 శాతం కలిపి మద్ద ధర నిర్వహించాలన్నారు వ్యవసాయ ుత్పత్తుల సేకరణ కొనసాగించాలన్నారు వ్యవసాయ కార్మిక సంఘం ిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి ాధకంలో 200 రోజులు పని దినాలు పెంచాలని వ్యవసాయ ాలీలకు 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక కార్మిక కనీస పెన్షన్ పెంచాలని అన్నారు కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీన అక్క పెల్లి సుధాకర్ రైతు సంఘంజిల్లా కమిటీ సభ్యులు చల్లా నరసింహారెడ్డి రైతు సంఘం మండల నాయకులు కోడెం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కొమ్మాల ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు...

### - యాగంలో పాల్గొన్న నాయకులు



పరకాల నియోజకవర్గం మే 11 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండలం. ఈరోజు కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవములు భక్తిశ్రద్ధలతో వేద మంత్రములతో ఘనంగా జరిగినాయి జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో సుదర్శన హెూమం జరిగింది 108 కలశములతో స్వామివారికి అభిషేకం చేయడం జరిగింది ఆలయంలో వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ జయంతి కార్యక్రమంలో ఈవో నాగేశ్వరరావు కొమ్మాల మాజీ ఉపసర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రమాదేవి సాయిలి. ప్రభాకర్ దంపతులు ధర్మకర్త శ్రీనివాసాచార్యులు బొమ్మల రమేష్ విరాటి. స్వర్ణ రవీందర్ రెడ్డి లింగారెడ్డి నాగేశ్వరరావు ప్రధాన పూజారులు రామాచార్యులు అర్చకులు ఫణిందర్ విష్ణు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు జయంతి సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగిందిఅన్నదాన నిర్వాహకులు. ఉకల్ సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ దంపతులు సాయిలి. రమాదేవి ప్రభాకర్ దంపతులు రవీందర్ రెడ్డి స్వర్ణ లింగారెడ్డి సాయిలి శ్రీనివాస్ నాగేశ్వరరావు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష

### దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా...! తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ులకొండపల్లి : తెలంగాణ పత్రిక ప్రతినిధిప్రతీ ఒక్కరూ ఉన్నత ఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహెూత్సవ ార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు ేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ ందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి...

### - బీరప్ప దేవుని దయతో ప్రజలు క్షేమంగా ఉండాలి
### - ప్రభుత్వం కండ్లు తెరిపించాలి..!
### - మందపల్లిలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):బీరప్ప దేవుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను ఆగమాగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళను బీరప్ప దేవుడు తెరిపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామం లో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో ఆదివారం హరీశ్ రావు పాల్గొన్నారు. బీరప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేత కాక రాష్ట్ర ప్రజలను ఆగం ఆగం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలోనే సిద్దిపేట ప్రజల రైలు కలను నెరవేర్చామని తెలిపారు. మందపల్లి గ్రామం వద్ద డీఎక్స్ఎన్ కంపెనీ ఏర్పాటు చేయించి ఎంతో మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. బీరప్ప దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీరప్ప ఉత్సవ కమిటీ సభ్యులు హరీశ్ రావును సత్కరించారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా దేవాలయంలో పూజలు



ాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 1మండలం లోని కాటేపల్లి గ్రామంలో ఆదివారం రోజున మన ేశ సరిహద్దులో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో మన వాన్లకు విజయం చేకూరాలని కోరుకుంటూ గ్రామ ప్రజల మక్షంలో రాములవారి గుడి దగ్గర ఆర్మీ జవాన్ల శ్రేయస్సు,శక్తి జయం కోసం పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ాటేపల్లి మాజీ సైనికులు ఏనుగు బాలకృష్ణారెడ్డి, తాజా మాజీ ర్పంచ్ మంత్రి రాజు, పచ్చిమట్ల హరికృష్ణ, పల్లపు రుణాకర్,బురెడ్డి జన్మేజయ, పచ్చిమట్ల నర్సయ్య, పచ్చిమట్ల ాములు, వల్లాల సురేష్, దాసం నాగరాజు, వల్లాల నరేష్, ంధముల నాగరాజు, వల్లాల నాగరాజు, వడ్లకొండ సాయి కిరణ్ వల్లాల బాల మల్లేష్ గ్రామ ప్రజలు మరియూ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్



తెలంగాణ పత్రిక మే మునిపల్లి మండల లో ఆదివారం మధ్యాహ్నంరోజు మునిపల్లి గ్రామంలో మల్లేశం గౌడ్ కూతురు కుమారుడు పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ వట్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజినీకాంత్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్ యువత అధ్యక్షులు ఆనంద్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు కార్యకర్తలు రాము నాగరాజు

# క్రీడాకారులకు టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన సిరిపురం సమ్మరాజు

### - ట్రైనీ ఎస్సై స్వాతి, చేతుల మీదుగా క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత





ంగాధర మే 11 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం ంద్రంలో జరుగతున్న ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపును సిరిపురం మ్మరాజు మెమోరియల్ కప్ మ్యాచ్ నిర్వహించారు. దీనికి ుఖ్యఅతిథి గా గంగాధర పోలీస్ ట్రైని, ఎస్సై స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు లుపు ఓటములు సహజము అని యువత ఎప్పుడు చెడు ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రీడల వైపు ప్రయాణం ేయాలి అని , క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ంటారని పేర్కొన్నారు. జీవితం లో వ్యాయామం కూడా ఒక ాగంగా అలవాటు చేసుకోవాలి. చెడు వ్యసనాలకు అలవాటు ాకుండా ఉండాలి అంటే క్రీడాలా వైపు దృష్టి మల్చుకోవాలని ోరారు. డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి యువత చాలా మంది ానిసలుగా మారుతున్నారు అని ట్రైనీ ఎస్సై స్వాతి తెలిపారు. ిరిపురం సమ్మరాజు యువ క్రీడాకారులకు 65 మందికి టీషర్ట్స్ ్పాన్సర్స్ చేసిన సందర్భంగా వారికి ఎస్సై ప్రత్యేక ధన్యవాదములు ెలిపారు. కోచ్ గంట విజయ్ ఆధ్వర్యంలో పదిహేను రోజులు ుండి దాదాపు 80 మంది క్రీడాకారులు ఉదయం సాయంత్రం ాల్గొంటున్నారు. ఈకార్యక్రమంలో యువనాయకుడు జాతీయ క్రీడాకారుడు ఠాగూర్ గంట విజయ్ ,కట్ల శ్రీనివాస్ ,గుజ్జెటి లవకుమార్ , ఉపేందర్,గంట, వివేక్, రామకృష్ణ.మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే...



డోర్నకల్ మే 11 (తెలంగాణ పత్రిక) మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాద్ సూర్యపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బాహెూజీ గూడెం గ్రామపంచాయతీలోని భోజ్య తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో మరిపెడ బంగ్లాకు వెళ్తుండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్ (19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరోసటి రోజు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జరిగిన ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అదే రోజు రాత్రి ఇటుక బట్టీలకు రేగాడి మట్టి తోలుతున్న వాహనాలు తగిలి ఉంటాయని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని మృతుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు.. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహెూజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీర భద్రం,బానురుషి,శ్రీను,డాక్టర్ వేంకన్నా,గండి వీరభద్రం,తొట్టి సత్యం,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

## సరస్వతి పుష్కరాల పనుల తీరుపై

# మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం



కాళేశ్వరం,మే 11: సరస్వతి పుష్కరాలు ప్రారంభానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉంది అభివృద్ధి పనుల్లో ఇంత స్లో ఏంటి అంటూ అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఆదివారం కాళేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించేందుకు వచ్చిన సందర్భంగా ఎక్కడి పనులు అక్కడే ఇంకా జరుగుతుండడంతో అవాక్కయ్యాడు సమయం ఆసన్నమైందని త్వరతగాతిన పూర్తి చేయాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న అభివృద్ధి పనులు విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు చాలా స్లోగా జరుగుతుండడం మీరే బాధ్యులవుతారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని, 12 రోజులు పండుగ వాతావరణంల రంగురంగులతో విరజిల్లేలా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరించాలని తెలుపుతూ పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాళేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించే ఈ పుష్కరాలకు తదుపరి రోజుల్లో రాష్ట్ర గవర్నర్, ఇతర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్ల మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం చాలా ముఖ్యమని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రత పాటించేందుకు ప్రతి 30 నిమిషాలకోసారి పరిశుభ్రం చేసే విధంగా పర్యవేక్షకులను నియమించాలని ఆదేశించారు. పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యతలు తీసుకొని జరిగే పనులలో నిమగ్నమై నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని, ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని తెలుపుతూ విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు మీరే బాధ్యులవుతారని పేర్కొన్నారు. ఆరు జనరేటర్ 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. దేవాలయం, 100 గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు.

# ఢిల్లీ ఎయిర్ పోర్టులో 100 విమానాల రద్దు




**న్యూఢిల్లీ,మే 11:**భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి రాకపోకలు సాగించే 100 విమానాలను ఆదివారం రద్దు చేసినట్టు ఎయిర్ ఫోర్స్ వర్గాలు తెలిపాయి. అలాగే దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో సుమారు 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసినట్టు వెల్లడించాయి. ఆదివారం ఉదయం 5గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు 52 దేశీ, 44 ఇన్ కమింగ్, ఒక అంతర్జాతీయ విమానాన్ని రద్దు చేశారు. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ ఓ ప్రకటనలో తెలిపింది. కానీ భద్రతా చర్యల కారణంగా, సెక్యూరిటీ తనిఖీ కేంద్రాల వద్ద కొన్ని విమాన షెడ్యూల్‌లు, ప్రాసెసింగ్ టైం ప్రభావితమయ్యే చాన్స్ ఉందని పేర్కొంది. ప్రయాణికులు భద్రతా సిబ్బందికి సహకరించాలని సూచించింది.కాగా, ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే విమానయాన కేంద్రం. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1300 విమానాలు రాకపోకలు సాగిస్తాయి. భారత్ పాక్ ఉద్రిక్తతల కారణంగా పలు మార్లు సేవలకు అంతరాయం కలిగింది. అయితే సైనిక చర్యలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినప్పటికీ విమానాశ్రయంలో అదనపు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే విమానాలకు రద్దు చేసినట్టు తెలుస్తోంది.

## పుల్వామా ఉగ్రవాద దాడిలో

# మా ప్రమేయం ఉంది

### అంగీకరించిన పాక్ సైన్యం



**న్యూఢిల్లీ,మే 11:**పహల్గాం టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాక్ కు తగిన బుద్ధి చెప్తోంది. ఆపరేషన్ సింధూర్ పేరుతో హడలెత్తిస్తోంది. ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ దాడులను నిర్వహిస్తోంది. అయితే పాక్ తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు. అసలు మా దేశంలో ఉగ్రస్థావరాలే లేవు అంటూ అక్కడి మంత్రులు స్టేట్ మెంట్స్ ఇస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పుడు పాక్ వక్రబుద్ధి బయటపడింది. 2019 పుల్వామా దాడిలో తమ ప్రమేయం ఉందని పాకిస్తాన్ సైన్యం అంగీకరించింది.2019లో పుల్వామాలో 40 మంది పారామిలిటరీ సిబ్బంది హత్యలో తమ పాత్ర ఉందని పాకిస్తాన్ సైనిక ఉన్నతాధికారులు అంగీకరించారు. పుల్వామా ఉగ్రవాద దాడి పాకిస్తాన్ సైన్యం యొక్క "వ్యూహాత్మక ప్రతిభ" అని పాకిస్తాన్ వైమానిక దళంలోని ఉన్నతాధికారి తెలిపారు. దీంతో ఇస్లామాబాద్ రావల్పిండి ఉగ్రవాద రహస్యం బయటపడింది. పుల్వామాలో మా వ్యూహాత్మక దాడితో మా పవర్ చూపించామని ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీంతో పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ నిర్దోషి అని చెప్పడానికి వీలు లేకుండా పోయింది.జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ఆత్మాహుతి దాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మృతి చెందిన పుల్వామా దాడిలో పాకిస్తాన్ ప్రమేయాన్ని నిరంతరం ఖండిస్తోంది. అప్పటి పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ఈ దాడిని "తీవ్ర ఆందోళన కలిగించే విషయం" అని తెలిపారు. కానీ దాడిలో దాని సైనిక సంస్థ పాత్రను తిరస్కరించారు. పుల్వామా దాడికి ప్రతీకారంగా భారతదేశం లోని బాలాకోట్‌లోని ఉగ్రవాద శిబిరంపై వైమానిక దాడులు నిర్వహించింది. ఉగ్రవాద స్థావరాలపై జరిగిన ఆపరేషన్‌లోఅతిపెద్ద శిక్షణా శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని 12 మిరాజ్ 2000 జెట్‌లు పాల్గొన్నాయి.

## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం..

# ఐరాస భద్రతామండలికి భారత బృందం



కాల్పులు విరమణకు శనివారం రెండు దేశాలు అంగీకరించినా భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగీకారం కుదిరిన మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్ఎస్ పుర సెక్టార్ లో భారత సైన్యంపై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ క్రమంలో రెండు దేశాల డీజీఎంవోలుసోమవారం మధ్యాహ్నం హాట్‌లైన్‌లో చర్చలు జరుపబోతున్నారు.ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేధానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేధానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి. ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం ఉందని నిర్ధారించే ఈ తాజా ఆధారాలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి అందజేయాలని భారత్ భావిస్తోంది. వచ్చే వారం జరుగనున్న 'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ రిసొల్యూషన్ 1267సాంక్షన్స్ కమిటీ సమావేశంలో తాజా సాక్ష్యాధారాలను అందజేయనుంది. అందుకోసం భారత్ ఒక బృందాన్ని భద్రతామండలికి పంపుతోంది. ఈ విసయాన్ని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# జనాభాప్రాతిపదికన కొత్త ఆసుపత్రుల ఏర్పాటు: మంత్రి దామోదర



**జగిత్యాల,మే11:** రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన కొత్త ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాత్రి ధర్మపురి కి చేరుకున్న మంత్రి ఆదివారం ఉదయం ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం నేరుగా జగిత్యాలకు చేరుకున్న మంత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. సమావేశం తర్వాత మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లిన దామోదర రాజనర్సింహ ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీల భర్తీ తో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎంసిహెచ్, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాలల సమస్యలతో పాటు ఇన్ కంప్లీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాలపై చర్చించిన్నట్లు మీడియా కు వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది నియామకం, నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలా సంఖ్య పెంచాలని సిబ్బంది కి సూచించిన మంత్రి డయాలసిస్ పెషేంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జాతీయ రహదారుల వెంట ప్రతి 35 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ అవసరం ఉందన్న మంత్రి జగిత్యాల లో త్వరలోనే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొద్ది నెలల క్రితం జగిత్యాల వైద్య విధాన పరిషత్ లో నిధుల విషయంలో జరిగిన అవకతవకలపై ఎంక్వయిరీ చేపడతామని స్పష్టం చేశారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇండియన్ ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉంటుందని ప్రకటించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రోకు దక్కిన అరుదైన గౌరవం.. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం గుర్తింపు



హైదరాబాద్ మెట్రోకు అరుదైన గౌరవం, గుర్తింపు లభించింది. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా కేస్ స్టడీ నిర్వహించి, హార్వర్డ్ బిజినెస్ రివ్యూలో ప్రచురించింది. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విజయవంతమైన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మెట్రో ప్రాజెక్టులలో ఇది ఒకటిగా గుర్తించింది. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఈ మెట్రో రైలు ప్రాజెక్టు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ నేపథ్యంలో మొదట ఎన్నో అడ్డంకులు ఎదుర్కొందని హార్వర్డ్ తెలిపింది. భూసేకరణ, రాజకీయ ఒత్తిళ్లు, ప్రజా నిరసనలు వంటి ప్రధాన సవాళ్లను అధిగమించడంలో మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి దార్శనిక నాయకత్వాన్ని, వ్యూహాత్మక అమలును ఈ అధ్యయనం ప్రశంసించింది.మెట్రోను భారతదేశంలోని అత్యుత్తమ మెట్రో వ్యవస్థలలో ఒకటిగా మార్చడానికి కీలకమైన నిర్ణయాలు, పరిపాలన సామర్థ్యం దోహదపడ్డాయి. ఇందుకు అవలంభించిన వ్యూహాలు, రంగాల మధ్య సమన్వయం, ఆధునిక సాంకేతికత, దౌత్యపూరిత చర్చలు వంటి అంశాలు మెట్రో ప్రాజెక్టును ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేశాయని హార్వర్డ్ పేర్కొంది. ఈ ప్రాజెక్టులో వినూత్న ఆర్థిక విధానాలు, ఉన్నత ఇంజనీరింగ్ పరిష్కారాలు, సమర్థవంతమైన చర్చల వ్యూహం ద్వారా అవరోధాలను అధిగమించారు. కాగా, ఆవిష్కరణ, దౌత్యం, ఆర్థిక నమూనాకు గుర్తింపు పొందిన ఈ ప్రాజెక్ట్ నేడు ప్రపంచవ్యాప్తంగా పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక బ్లూప్రింట్‌గా పనిచేస్తుంది. ఇది భారతదేశానికి మరో గర్వకారణమైన క్షణం అంటూ హైదరాబాద్ మెట్రోపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## యూపీలో బ్రహ్మోస్

# తయారీ యూనిట్ ప్రారంభం..




యూపీ: బ్రహ్మోస్ క్షిపణి పని తీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్?ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఉత్పత్తి యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 300 కోట్ల రూపాయల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ యూనిట్ సుమారు 80 హెక్టార్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక, ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ క్షిపణిని ఉపయోగించినట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ ధృవీకరించారు. పుల్వామా ఉగ్రవాద దాడిలో మా ప్రమేయం ఉంది.. అంగీకరించిన పాక్ సైన్యంఅయితే, ఆపరేషన్ సింధూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణి శక్తి స్పష్టంగా కనిపించిందని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. కాగా, ఎవరైనా దానిని మిస్ అయితే, బ్రహ్మోస్ పని తీరు గురించి తెలుసుకోవాలనుకుంటే పాకిస్తాన్‌ను అడగవచ్చని అన్నారు. ఇక, ఉగ్రవాదం కుక్క తోక లాంటిది.. అది ఎప్పుడూ నిటారుగా ఉండదన్నారు. అయితే, మున్ముందు జరిగే ఏ ఉగ్రవాద చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు.. ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు.. టెర్రరిజం నివారణ కోసం మోడీ నాయకత్వంలో మనమందరం కలిసి పోరాడాలని యోగి ఆదిత్యనాథ్ పిలుపునిచ్చారు.

# ఆందోళనలో మానవాభివృద్ధి



ప్రపంచ మానవాభివృద్ధి ప్రగతి గడచిన మూడున్నర దశాబ్దాల్లో అత్యంత తక్కువ నమోదు కావడం పట్ల ఐక్యరాజ్య సమితి చీఫ్ అంటానియో గుటెరస్ వ్యక్తపర్చిన ఆందోళన మానవాళికి హెచ్చరిక. కరోనా మహమ్మారితో పూర్తిగా రెండు సంవత్సరాలు ఆర్థిక వ్యవస్థ స్తంభించిన అనంతరం మానవాభివృద్ధిలో సుస్థిరత నెలకొని మరింత మెరుగుదల దిశగా పయనించాల్సింది పోయి అధమ స్థాయికి దిగజారడం ఆత్మవిమర్శనాపూర్వకంగా ఆలోచించాల్సిన విషయం. 2024 సంవత్సరానికి ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ప్రపంచ మానవాభివృద్ధి నివేదికను మంగళవారం వెలువరించింది. కృత్రిమ మేధ యుగంలో ప్రజలు, అవకాశాలపై నివేదిక విశ్లేషించింది. మానవాభివృద్ధి ప్రగతి నిర్ణయించుకున్న లక్ష్యాలకనుగుణంగా లేదు. మానవాభివృద్ధి తక్కువ ఉన్న దేశాలు, ఎక్కువ ఉన్న దేశాల మధ్య అసమానతలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని నివేదిక కుండబద్దలు కొట్టింది. ఈ అసమానతలు వరుసగా నాల్గవ తడవ కూడా మరింతగా విస్తరించడం ఆందోళన కలిగించే విషయం. ఆర్థిక, పర్యావరణ షాక్‌లు మానవాభివృద్ధికి తప్పవని, వాణిజ్య ఉగ్రవాదం పర్యవసానాలూ వెంటాడుతున్నాయని, రుణ సంక్షోభం, నిరుద్యోగిత పెరుగుతాయని క్లిష్టతర భవిష్యత్‌ను ఆవిష్కరించింది. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ)కు హ్యూమన్ ఫేస్ ఉండాలన్న హితబోధ జాగరూకతను సూచిస్తుంది. విద్య, ఆరోగ్య రంగాలను ఆధునీకరించాలన్న సిఫారసు తక్షణం కార్యాచరణలో పెట్టాల్సి ఉంది.మానవాభివృద్ధి సూచిలో భారతదేశం ర్యాంక్ గతం కంటే స్వల్పంగా మెరుగుపడినా ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష సవాళ్లను సృష్టిస్తూనే ఉన్నాయని యుఎన్‌డిపి నివేదికతో తెలుస్తుంది. 193 దేశాల్లో మన దేశం స్థానం 130. అదే 2022లో మన ర్యాంక్ 133. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవితం, జ్ఞానాన్ని సంపాదించడం, మంచి జీవన ప్రమాణం.. ఈ మూడు ప్రధాన అంశాల్లో మన దేశం బలంగా ఉందని నివేదికలో పేర్కొన్నారు. ఉపాధి హామీ, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాలు మానవాభివృద్ధి ప్రగతికి కొంత వరకు పని చేశాయని చెప్పవచ్చు. కాగా సమాజంలో ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో శత కోటీశ్వరుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని ఫోర్బ్స్ సహా పలు అంతర్జాతీయ సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నాయి. వాటికి అభిముఖంగా దిగజారుతున్న పేదరికం వృద్ధి, ప్రజల కొనుగోలు శక్తి తరుగుదల, పారిశ్రామిక మందగమనం, ఉపాధి అవకాశాల తగ్గుదల, పోషకాహార లోపం, పాఠశాలల్లో డ్రాపవుట్స్, బాలకార్మిక సమస్యలు పీడిస్తున్నాయి. ప్రపంచ ఆకలి సూచిలో ఇండియా స్థానం చిట్టచివరిలో ఊగిసలాట అసమానతల తీవ్రతకు ప్రతిరూపం. 2023-24లో మహిళా కార్మిక శక్తి భాగస్వామ్యం 41.71 శాతానికి పెరిగిందని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సర్వేలో ఉటంకించబడింది. మహిళాశక్తి సద్వినియోగం కావాలంటే మహిళలు ఉద్యోగాల్లో చేరే వాతావరణం నెలకొల్పబడాలి. వారు తమ ఉద్యోగాలను నిలుపుకునే అవకాశాలు సృష్టించబడాలి. ప్రస్తుతం ఆ పరిస్థితులు తక్కువేనన్నది నిపుణుల మాట. రాజకీయ భాగస్వామ్యంలో మహిళల వెనుకబాటు కొనసాగుతోంది. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఎప్పటికి సాకారమవుతాయో తెలియకుండా ఉంది. ఈ పరిస్థితుల్లో మార్పు రాకుండా మానవాభివృద్ధి పెరగదన్నది కఠోర నిజం. ఆదాయ, లింగ అసమానతలు భారతదేశ మానవాభివృద్ధి ప్రగతిని 30.7 శాతం తగ్గించాయి. ఎ.ఐ., అభివృద్ధి పరిమితులపై మానవాభివృద్ధి ఆధారపడి ఉంది. ఎ.ఐ. విషయంలో 2019లో సున్నా స్థానంలో ఉన్న ఇండియా పరిశోధకులను నిలుపుకుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల నియోజకవర్గం మే 11 (తెలంగాణ పత్రిక) గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ,సంగెం,15,16,17 వ డివిజన్ లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని,నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.గీసుకొండ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 40 లక్షల 13వేల రూ, సంగెం మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 41 లక్షల 65వేల 500రూ విలువ రూ,17 వ డివిజన్ కి చెందిన 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 37వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 1740 మందికి 5 కోట్ల 65 లక్షల



79 వేల 500 రూపాయల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు

## స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక..

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్ మే 11 ( తెలంగాణ పత్రిక)స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి



గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్ మే 11( తెలంగాణ పత్రిక )పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల




జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

రాయికల్ మే11 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని భీమన్నవాడలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి కల్యాణ మహోత్సవాని పురోహితులు గట్టుపల్లి రమేష్ అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పల్లికొండ సుధాకర్, నారాయణ, భగవంతం వంశీ వర్ధన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## కానిస్టేబుల్ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటా

**- కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి**

కామారెడ్డి ,మే 11 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కానిస్టేబుల్ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మావోయిస్టులు మందుపాతర పేల్చిన ఘటనలో మృతి చెందిన పాల్వంచకు చెందిన వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు.



## సృష్టిలో తల్లి ప్రేమను మించింది ఏమీ లేదు...

**- మాతృమూర్తి హాషా విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించిన -ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 11:సృష్టిలో తల్లిని ప్రేమను మించింది ఏమీ ఉండదని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.మదర్స్ డే సందర్భంగా దిలావూర్పూర్ గ్రామ పరిధిలోని కేతావత్ తండాలో తన తల్లి కేతావత్ హాషా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని అన్నారు.అమ్మ లేకపోతే జననం లేదు..గమనం లేదు ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లేనని కొనియాడారు.పుట్టినప్పటినుంచి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలు పంచుకుంటుందని అన్నారు.ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని స్పష్టం చేశారు.చిన్నప్పటినుంచి తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని



గుర్తు చేశారు.తన తల్లిదండ్రులు కీఎశే. కేతావత్ వీర్యా నాయక్-హాషా కష్టపడడం వల్లనే తాను ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు.

## కోడిమ్యాలలో పాతికేళ్ల తర్వాత శిశుమందిర్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కొడిమ్యాల మే 11. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోనీ శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యాపీఠం లో 1999-2000 వ సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అనే పాట నిజం చేస్తూ పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక ద్వారా ఒకచోట చేరి సందడి చేశారు.స్థానిక మునురు కాపు సంఘం లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.తమ చిన్ననాటి స్నేహితులు,చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు.తమ గత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. వీరిలో చాలామంది వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నతంగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన వారు కూడా ఉన్నారు.ఈ సందర్భంగా తమకు చిన్నప్పుడు విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయులను(గురువులను) శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు.జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని



ఆశీర్వదించారు.తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆచార్యులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా దేవాలయంలో పూజలు

అందోల్ బీజేపి పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ పటేల్ జహీరాబాద్ (తెలంగాణ పత్రిక) మే 11 అందోల్ ఆదివారం రోజున మన దేశ సరిహద్దులో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో మన జవాన్లకు విజయం



చేకూరాలని కోరుకుంటూ ప్రజల సమక్షంలో రాములవారి శ్రీ ఆంజనేయ గుడి దగ్గర ఆర్మీ జవాన్ల శ్రేయస్సు,శక్తి విజయం కోసం పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలు మరియూ గ్రామ యువకులు పాల్గొన్నారు

## ఘనంగా కీర్తి శేషులు శ్రీరాముల శ్రీను జన్మదిన వేడుకలు

భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 11 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కీర్తి శేషులు శ్రీరాముల శ్రీను, (ఎస్ ఐ) జన్మదిన వేడుకలను అభిమానులు స్నేహితులు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మళ్లీ వారిని ఒకసారి మనస్ఫూర్తిగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జంగాల శ్రీనివాసరావు, దుబాకుల రాము, చల్లా రమేష్, పరాంకుశం రాజా, పానుగంటి రాఘవులు, రూంజా శ్రీను, నీలం సురేష్, ఇనపనూరు రాంబాబు, దోసపాటి రాంబాబు, కుమ్మరకుంట్ల కుమార్, కళ్లెం రాజేష్, గుజ్జా పూర్ణ, అభిమానులు పాల్గొన్నారు.



## బీజేపీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

రంగారెడ్డి మే 11 (తెలంగాణ పత్రిక):-ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.ఆదివారం యాచారం మండలం నల్లవెల్లి గ్రామం మాజీ సర్పంచ్,బీజేపీ జిల్లా కార్యదర్శి దేరంగుల రాజేష్ అద్వర్యంలో,రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సమక్షంలో,జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అద్యక్షతన నల్లవెల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు,మాజీ వార్డు సభ్యులు బైండ్ల లక్ష్మయ్య,దేరంగుల కొండలు,జిల్లా శంకర్ తో పాటు దాదాపు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి బీజేపీలో చేరడం జరిగింది.ఈ సందర్బంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి బిజెపి సర్కార్,ఈసారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం కాయమని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండా మధుకర్ రెడ్డి,కుమ్మరిగూడెం పురుషోత్తం,రాయికంటి విజయ్ కుమార్,బీజేవైమ్ నాయకులు



శిరమోనిశేఖర్,వినోద్‌కుమార్,యాదగిరి,శ్రీధర్‌రెడ్డి,మల్లేష్,రమేష్,రాజు,నర్సింహ,శ్రీనివాస్,యాదయ్య,రామునాయక్,లోక్య,వెంకటేష్,మారయ్య,రోశయ్య,ప్రేమేందర్ నల్లవెల్లి గ్రామ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుశీల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏసిపిసాంబరాజు...

**- జూగుంట్ల సుశీలమ్మ చిత్రపటానికి ఘనమైన నివాళులర్పించిన ఏసీపీ సాంబరాజు.**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 11): పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ రాష్ట్ర నాయకులు జూగుంట్ల శ్రీనివాసరావు మాతృమూర్తి జూగుంట్ల సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.ఆదివారం స్వర్గీయ జూ గుంట్ల సుశీలమ్మ దశదిన కార్యక్రమం సకిని వీడు గ్రామంలో వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం ఎసిపి యు సాంబరాజు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు పాటు పలువురు ప్రముఖులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి వారు సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచే మనోధైర్యాన్ని కల్పించారు.అదేవిధంగా హైదరాబాదు




ఏసీపీ విష్ణుమూర్తి ప్రముఖులు వెంకటరత్నం చిలక బత్తిని కనకయ్య జూ గుంట్ల అన్నపూర్ణ జూ గుంట్ల ప్రభాకర్ రావు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పాదాభివందనం చేసిన మాజీ ఎమ్మెల్యే...

**- స్వచ్ఛమైన ప్రేమకు అమ్మ ఆప్యాయత**

కామారెడ్డి, మే 11 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)మాతృమూర్తి అమ్మ ఆప్యాయత ఎంతో గొప్పదని కామారెడ్డి జిల్లా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా ఆదివారం కామారెడ్డి జిల్లా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే తన తల్లి కాళ్ళకు పాదాభివందనం చేశారు. మాతృ దినోత్సవం సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తన తల్లి కి పాదాభివందనం చేసిహానమస్కరించారు. అనంతరం ఆయన అమ్మ ఆప్యాయత అనురాగాలకు చిరునామా అమ్మ అని



కొని యాడారు. స్వచ్ఛమైన ప్రేమ ప్రతిరూపం అమ్మ అని అన్నారు. మాతృమూర్తుల అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ తెలిపారు.

# మంచినీటికి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు...



వీణవంక ప్రతినిధి,మే 11( తెలంగాణ పత్రిక) వీణవంక మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా నూతన మంచినీటి పైపులు కోసం గత మూడు రోజుల క్రితం పైప్లైన్ తీయడం జరిగింది. కానీ, ఇంతవరకు కూడా పైప్లైన్ వెయ్యడం లేదని,వీణవంక ఎస్బిఐ ఆపోజిట్ లైన్, పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న కాలనీవాసులు వాపోతున్నారు. అసలే ఎండాకాలం అందులో మంచినీటి కొరత అధికంగా ఉన్న సమయంలో, రోడ్డు కాంట్రాక్టర్ కనీస సమయపాలన లేకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఒకే రోజున చేయాల్సిన పనిని, మూడు రోజులు వాయిదాలు వేస్తూ, మా ఇండ్ల ముందు పైప్ లైన్ కు గుంత తీసి, మమ్మల్ని తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నారని, మాకు నరకం చూపిస్తున్నారని, కనీస అవసరాలకు నీరు లేకుండా, పాత పైపులైన్ కనేక్షన్లను తొలగించడం జరిగిందని, కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని, వెనువెంటనే మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులు యుద్ధ ప్రతిపాదికన మొదలుపెట్టాలని, ఎస్బిఐ లైన్ ఆపోజిట్ ఉన్న, పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న కాలనీవాసులు కోరుతున్నారు.

# అమర జీవి కామ్రేడ్ శతజయంతి ఉత్సవాలకు అల్లం వారి ఆర్థిక సహాయం



పరకాల నియోజకవర్గం మే 11 (తెలంగాణ పత్రిక) దాతృత్వం చాటుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా, ప్రజాసేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి 15,000 రూపాయల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అల్లం బాలకిషోర్ రెడ్డి చరవాణి ద్వారా మాట్లాడుతూ ఐదు దశాబ్దాలు అల్పెరుగని ఉద్యమకారునిగా ప్రజా సేవకునిగా నర్సంపేట శాసనసభ్యులుగా ప్రజాసేవ కు అంకితమై ఓటమి లేకుండా ఐదు సార్లు శాసనసభ్యునిగా రికార్డు సృష్టించడం ఒక ఓంకార్ కె సొంతమని ఆయన కొనియాడారు.కమ్యూనిస్టు ఉద్యమాలకు ఊపిరి పోసిన నాయకుని కోసం సహాయాన్ని చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ విరాళాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా గోన కుమారస్వామి, మంద రవిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్, తిప్పారపు రవిందర్, బండి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పోట్రు ప్రవీణ్



పెనుబల్లి, మే 11 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని వీఎమ్. బంజర్ లో వంగ సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన భువనపాలెం కు చెందిన యలమంచి రాంబాబు, కల్పన దంపతుల కుమార్తెలు జస్విత అండ్ హస్విత ల హాఫ్ శారీ ఫంక్షన్ లో పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# కన్నుల పండుగగా యర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణం

కోదాడ : మే 11 (తెలంగాణ పత్రిక ) ముల్లోకాలు మురిసేలా యర్రవరం బాల ఉగ్ర నరసింహుని కళ్యాణంలో భక్తితో పులకించిన భక్త జనం ఆదివారం కోదాడ మండలం యర్రవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ధూళ్ళగుట్ట బాల ఉగ్రనరసింహ స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారికి దేవాలయం ట్రస్టు ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం చేతుల మీదుగా వస్త్రాలను సమర్పించారు. అలాగే భక్తులు కూడా పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో.. సమాజంలో శాంతి....

## - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక)ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి సహనం నెలకొంటుందని, శ్రీరామ నామం... హనుమాన్ స్మరణలో ఉన్న శక్తి బలం దేనిలో ఉండదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం రాత్రి హనుమాన్ పూజ, భజన కార్యక్రమం నిర్వహించారు. హరీశ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ నేతృత్వంలో హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలధారణ స్వాములు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా హరీశ్ రావు మాట్లాడుతూ శ్రీరామ నామ స్మరణ, హనుమాన్ స్మరణ వల్ల సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. హనుమాన్ స్వాముల దీక్ష సమాజ శ్రేయస్సుకు, మానసిక ప్రశాంతతకు ఎంతో మేలు చేస్తుందన్నారు. నిత్యం హనుమాన్ స్వాములు చేసే హనుమాన్ చాలీసా, శ్రీరామ జపం, హనుమాన్ నామ పారాయణం ఎంతో శక్తి ని బలాన్ని ఇస్తుందన్నారు. హనుమాన్ దీక్షా పీఠాధిపతులు దుర్గా ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ స్వాములు భజన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాలుగు దశాబ్దాల కిందట సిద్దిపేట హనుమాన్ దీక్షలకు బీజం వేసిందని, ఆనాడు దుర్గాప్రసాద్ స్వామిజీ ఆధ్వర్యంలో ఐదుగురితో మొదలైన ఈ దీక్ష ప్రస్తుతం వేల మందికి చేరిందని అన్నారు. సిద్దిపేటలో ప్రారంభించిన ఏ కార్యమైనా సిద్ధిస్తుందని చెప్పారు. సిద్దిపేట మట్టిలో ఆధ్యాత్మిక.. ధార్మిక బలం ఉందని పేర్కొన్నారు. అతి బలవంతుడు.. ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చే వాడు హనుమంతుడు అని అన్నారు. హనుమాన్ భక్తులతో కలసి భజన చేశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన హనుమాన్ దీక్ష పీఠాధిపతులు దుర్గా ప్రసాద్ స్వామిజీ నుంచి హరీశ్ రావు మంగళ శాసనాలు తీసుకున్నారు.

## రామ రామ సీతా రామా...!!

## - భక్తులు చేసే స్మరణ వారికి బలం. అదే వారిని కాపాడుతుంది...

రామ రామ సీతా రామా...!! అంటూ భక్తులు చేసే స్మరణ వారికి బలం అని, ఆ స్మరణ వారిని కాపాడుతుందని హనుమాన్ దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామిజీ అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ పూజ, భజన కార్యక్రమంలో స్వామీజీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ స్వామీజీ మాట్లాడుతూ హనుమాన్ మాల మొదలయిన నాడు ఇదేం మాల అనుకొనే వారని, హనుమాన్ మాల నేడు ఎల్లలు దాటిందని అన్నారు. హనుమాన్ దీక్ష స్వాములు నిత్యం నామ స్మరణ చేయాలని చెప్పారు. హనుమంతుని స్మరణకు మించిన శక్తి లేదని తెలిపారు. తక్కువ సంఖ్య లో మొదలయిన దీక్ష లక్షల మందికి సూచిక అయిందని పేర్కొన్నారు. హనుమాన్ మాల ధారణ అనేది మనస్సు ప్రశాంతతను ఇస్తుందని.. “ రామ రామ... రామ సీత అని మనస్సులో నిత్యం చదువుకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. హనుమాన్ దీక్షలో ఉన్న బలం,మహిమ దేనికి లేదన్నారు. హరీశ్ రావు నిత్యం ప్రజా సేవలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని ఆశీస్సులు అందించారు.

## రామ నామ మయమైన క్యాంపు కార్యాలయం....

శ్రీరామ నామంతో హరీశ్ రావు క్యాంప్ కార్యాలయం శనివారం రాత్రి మారు మోగింది. హనుమాన్ స్వాముల భజనలు, సంకీర్తనలతో రామ నామ మయం అయింది. హనుమాన్ స్వాములతో నిండి పోయింది. వందల మంది స్వాములతో ఆధ్యాత్మిక వైభవం వెల్లి విరిసింది. మూడు గంటల పాటు కీర్తనలతో స్వాములు భక్తిలో మునిగిపోయారు. ఈ సందర్బంగా భజనలో పాల్గొన్న హనుమాన్ స్వాములకు స్వాములకు పాలు, పండ్ల భిక్ష ఏర్పాటు చేసారు.



# మే20న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు వడ్డెర వృత్తిదారుల మద్దతు

## -కార్మిక శాఖలో నిధులపై విచారణ కమిటీ వేయాలి
## -వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలి
## -వడ్డెర వృత్తిదారులకు ఆధునిక పనిముట్లు,రుణాలు అందజేయాలి
## - -వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

ఇబ్రహీంపట్నం మే 11 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా తుర్కా యాంజాల్ కేంద్రంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం దేరంగుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ ఈ నేల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కు తమ సంఘం మద్దత్తు ఇస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులు అనేక సమస్యలు ఏదుర్కోన్నారని అన్నారు.వడ్డేర వృత్తిదారులకు ఏలాంటి రక్షణ లేదని అన్నారు.50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చరిత్ర సాక్షి వడ్డెర వృత్తిదారులని అన్నారు.వడ్డర వృత్తిదారులు శ్రమ ఫలితమే నేడు దేవాలయ కట్టాడాలు,ప్రాజెక్టు నిర్మాణం కానీ,కోట గోడలు,చెరువులు,కుంటలు నిర్మాణాలు,భవనాలు,రోడ్డు నిర్మాణాలలో వడ్డెర్ల కృషి ఎంతో ఉందని అన్నారు.క్వారీలపై,గట్టలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులు అనేక మంది పని చేస్తున్న సందర్భంగా కాలు,చేతులు విరిగి వికాలాంగులుగా మారితున్నారని అన్నారు.తమ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.కావున వడ్డెర వృత్తిదారులు చనిపోతే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని,అంగవైకల్యం చెందిన వారికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు ఆధునిక యాంత్రాలు ఇవ్వాలని అన్నారు.ఆధునిక ప్రపంచంలో ఆధునిక యంత్రాలతో ఎలా పని చేయాలి అనే దానిపై శిక్షణ ఇవ్వాలని అన్నారు.వడ్డెర వృత్తిదారులకు రుణాలు ఇవ్వాలని కోరారు.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి వడ్డెర వృత్తిదారులకు జీవిత భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని అన్నారు.ఈ యొక్క సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు,బోదాసు వెంకటేష్,నర్ర పాండు,కుంచం శంకర్,నాయకులు గండికోట సత్యం,గండికోట కృష్ణ,వరికుప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముడు ప్రపంచానికే ఆదర్శనీయుడు...

## -మెదక్ ఎంపీ రఘునందన రావు,

నంగునూరు, మే 11 (తెలంగాణ పత్రిక):శ్రీరాముడు యావత్ ప్రపంచానికే ఆదర్శ పూజనీయుడని మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెటగా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకటరమణాచారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీకి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఎంపీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం అర్చకులు ఎంపీకి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు మానవునిగా జన్మించి ఉత్తమమైన మానవ, కుటుంబ విలువలు పాటించాడని తెలిపారు. పెద్దల పట్ల గౌరవంతో మెదిలి లోకానికి ఆదర్శప్రాయుడైన పాలకుడిగా మిగిలారన్నారు. తండ్రి మాట జవ దాటకుండా, గురువుల మాట గౌరవించి రాక్షస సంహారం చేసి దేవునిగా నిలిచాడని చెప్పారు. రామాయణం కుటుంబ విలువలతో పాటు, అన్నదమ్ముల అనుబంధం తెలుపుతుందని చెప్పారు. నాడు సీతమ్మ కన్నీళ్లు రావణ సంహారానికి కారణమైందన్నారు. నేడు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో నుదుటి సింధూరాన్ని కోల్పోయిన 26 మంది మహిళల కన్నీరు ఉగ్రవాదం నిర్మూలనకు కారణమవుతుందని చెప్పారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్తాన్ ముష్కరులకు సరైన గుణపాఠం చెబుతుందని పేర్కొన్నారు. నర్మెట లోని శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, బీజేపీ నాయకులు వాసరి యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, కరుణాకర్, తిరుపతి రెడ్డి, రజనీకర్ రెడ్డి, కిషోర్, ఎల్లయ్య, అనిల్, నరేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్ల పురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ రఘునందన్ రావును సన్మానించారు.





# టీఎస్ఎఫ్‌సెట్ ఫలితాలలో రేస్ కళాశాల ప్రభంజనం

## - విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి -

కోదాడ : మే 11 (తెలంగాణ పత్రిక )టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంజనీరింగ్ కోర్సుల మరియు ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302 వ ర్యాంక్,పోసాని వంశీ1881వ ర్యాంక్, పల్లా సూర్య ప్రకాష్ 2976 వ ర్యాంక్, యలగొండ దీపిక 3125 వ ర్యాంక్, కట్టమూరి కీర్తన 4410 వ ర్యాంక్, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871 వ ర్యాంక్,కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



## గరిడేపల్లి మండల పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక



గరిడేపల్లి: మే11 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడుగా దూరే వినోద్, ఉపాధ్యక్షుడిగా మచ్చ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చింతమల్ల జయరాజ్, కోశాధికారి లతీఫ్ పాషా,కమిటీ సభ్యులుగా లింగయ్య, వెంకటేష్, విజయ్, ప్రదీప్, రవి, మట్టయ్య, సతీష్, జానీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ యూనియన్, మరియు హెల్త్ కార్డులు, గురుంచి చేర్చిచుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎస్ కే రఫీ, తిరపయ్య, పిట్ట వెంకటేష్, నందిపాటి అరవింద్, బిల్లా రాము, ఆలంపల్లి శేఖర్,పిట్ట గోపి, రామాంజి, శ్రీను, వెంకన్న, వీరస్వామి,మట్టయ్య,మురళి, వినోద్, వంశీ,మహేష్, చింటూ, ప్రేమ్ కుమార్, బొజ్జ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు లైన్ క్లియర్

**- నూతన అక్రిడేషన్ కార్డులకు మార్గం సుగమం**

**- జర్నలిస్టుల సంక్షేమం కోసం (ఐజేయు) నిరంతర కృషి**

**- జర్నలిస్టులకు భరోసా బాధ్యత (ఐజేయు) కే సాధ్యం**

**- టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌగడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 11 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తూ ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నా నూతన అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు గృహ నిర్మాణం వంటి పథకాలలో అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ తో కూడిన బృందం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరిగిందని ఇందుకోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాల తో మరణించిన ప్రమాదాలలో భయపడ్డా జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం వితలవారీగా జర్నలిస్టుల సంక్షేమ నిధి కింద ప్రభుత్వాలు విడుదల చేసిన నిధుల ద్వారా బ్యాంకు నుంచి వడ్డీని 22 కోట్ల రూపాయలు జర్నలిస్టు సంక్షేమానికి ఖర్చు పెట్టడం జరిగిందని ఆయన వివరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజల కోసం ప్రభుత్వం కోసం పరితపిస్తూ జర్నలిస్టుల వృత్తిలో కొనసాగుతూ మరణించడం వల్ల జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడకుండా ఐజేయు యూనియన్ ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 38 మంది జర్నలిస్టు కుటుంబాలకు ఏక మొత్తంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడమే కాక ప్రతినెల 3000 రూపాయల పెన్షన్ సౌకర్యాన్ని ఐదు సంవత్సరాలపాటు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. అంతేకాక జర్నలిస్టు పిల్లలకు పాఠశాలలో చదువుల నిమిత్తం ప్రతినెల 1000 రూపాయల చొప్పున గరిష్టంగా ఇద్దరి పిల్లలకు ట్యూషన్ ఫీజు కింద ఆర్థిక



సహాయం చేస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న వృత్తికి న్యాయం చేయట కోసం జీవితాలను అంకితం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల జర్నలిస్టుల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలం గడిచిన ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన వివరించారు. అంతేకాక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు మేనిఫెస్టో పెట్టిన జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు హై పవర్ కమిటీ ఏర్పాటు చేయాలని వెల్ఫేర్ ఫండ్ కమిటీ తో పాటు వెజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైమాక్షగా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేస్తూ జర్నలిస్టులకు గుండె ధైర్యం నింపడంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ముందంజలో ఉందని ఆయన అన్నారు. అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ గా సభ్యత్వాలు కలిగిన టియుడబ్ల్యూజే రోజురోజుకు అంచలంచలుగా ఎదుగుతూ తిరుగులేని అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ గా అవతరించిందని ప్రతి ఒక్కరి సహకారం అలా కృషి వల్ల యూనియన్ అనేక విజయాలను సాధించిందని ఆయన వివరించారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాల పేరుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని వివిధ రకాల క్రీడా పోటీలు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 12 మంది జర్నలిస్టులు వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలలో మొదటి విడతలో ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ తర్వాత రెండో విడతలో మహబూబ్ నగర్.గద్వాల జిల్లాలలో శిక్షణ శిబిరాలను జర్నలిస్టులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా టియుడబ్ల్యూ జె యూనియన్ లో సభ్యత్వాలు ఊహించిన విధంగా జరిగాయని తొందరలోనే జిల్లాస్థాయి యూనియన్ కమిటీలను ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టు యూనియన్ ముసుగులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు ఐజేయు యూనియన్ లో చోటు తగ్గదని జర్నలిస్టులు వృత్తి పవిత్రమైన వృత్తిగా ప్రతి ఒక్కరు భావించి క్రమశిక్షణ కలిగిన జర్నలిస్టులకు మాత్రమే టియు డబ్ల్యూజె లో చోటు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన తిప్పి కొట్టారు. అలివిగాక యూనియన్ పేరు చెప్పుకొని అడ్డగోలుగా ప్రవర్తిస్తే సహించేదే లేదని ఆయన హెచ్చరించారు.

## ఎంసెట్ ఫలితాలలో కవితా - శ్రీ విద్యా కళాశాలల విద్యార్థుల అత్యుత్తమ ప్రభంజనం

కోదాడ : మే 11 (తెలంగాణ పత్రిక ) కోదాడ కవిత – శ్రీవిద్యా కళాశాలల ఎంసెట్ ఫలితాలలో విద్యార్థుల అత్యుత్తమ ప్రభంజనం.ఆదివారం ప్రకటించిన ఎంసెట్ ర్యాంకుల ఫలితాలలో కవితా– శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు పొనగండ్ల ఉమేష్ రెడ్డి 3527 వ ర్యాంక్, ఎలమర్తి ప్రహర్షిని 7954 వ ర్యాంక్, ధరూరి బద్రీనాథ్ 8532 వ ర్యాంక్ ,కుంభజడ సౌమ్య 9131 వ ర్యాంక్,ఎం.గాయత్రి 11170 వ అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను శ్రీ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవిత కళాశాల ప్రిన్సిపాల్ గద్దె రఘు, కళాశాలల కరస్పాండెంట్ మాదల శ్రీధర్, మరియు అధ్యాపకులు అభినందించారు.



## గ్రామాలలో నీటి కష్టాలు...



బోథ్, మే 11,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రలోని 15 వ వార్డులోని ప్రజలు నీటి కష్టలు ఎక్కువయ్యాయి. కాలనీలో నిరుపయోగంగా ఉన్న తాగు నీటి పంపు ను బాగు చేసిన ఆ కాలని యొక్క నీటి దాహార్తిని తీర్చలేని వైనం కనబడుతుంది..ప్రతి రోజు తాగు నీటి కోసం మండల ప్రజలు ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారు..రాష్ట్ర ప్రభుత్వం పాటు మండల అధికార యంత్రాంగం వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని తాగు నీటి సమస్యలను సత్వరం పూర్తిచేయాలని 15 వ బ్లాక్ కాలని వాసులు కోరుతున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 11పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామ శివారులో మంజీరా నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ సిబ్బంది పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై డి. సునీల్ తెలిపారు.

## గంభీరావుపేటలో మాతృ దినోత్సవ వేడుకలు

**- ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు సంఘంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నుండి బ్రహ్మకుమారి రాజేశ్వరి హాజరయ్యారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముందుగా తలుగులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తల్లి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఈ సృష్టికి మూలం తల్లి ఆ తల్లిని ఆది గురువు అంటారు భగవంతుడు అంతటా ఉండలేక ఇంటింటిలో తన ప్రతిరూపంగా ఒక అమ్మను ఉంచారు కన్నతల్లి వృద్ధురాలు అయినా తర్వాత ఈ రోజులలో కొందరు వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారు చిన్నప్పటినుండి మనల్ని కని పెంచి పెద్ద చేసిన అలాంటి తల్లిని అలా చేర్పించడం బాధాకరం ఎవరు కూడా అలా చేయకుండా తల్లిదండ్రులను కంటికి రెప్పలాగా



చూసుకోవాలని వివరించారు బ్రహ్మకుమారిస్ సంస్థలో కుల మత భేదం లేకుండా వయోపరిమితి లేకుండా ఎలాంటి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం కోసం మెడిటేషన్ నేర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ రాజేశ్వరి. బికే లలిత. బికే రజిత. దేశెట్టి పద్మ. కమ్మరి విజయ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## చల్లా నరేందర్ రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 11 ): ఖమ్మం: ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు చల్లా రామకృష్ణ రెడ్డి సోదరుడు చల్లా నరేందర్ రెడ్డి ముస్తఫా నగర్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చల్లా నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.

## తొలి ప్రయత్నంలోనే ఎప్ సెట్ లో ర్యాంకులు సాధించిన కాకతీయ విద్యార్థులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:తెలంగాణ ఎప్ సెట్ 2025 ఫలితాలలో నిజామాబాద్ కాకతీయ విద్యార్థులు తొలి ప్రయత్నంలో అత్యుత్తమంగా రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. ఇటీవల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే ( లాంగ్ టర్మ్ కోచింగ్ ) లేకుండా డైరెక్ట్ ఎప్ సెట్ కు హాజరై మంచి ర్యాంకులు సాధించారని




పేర్కొన్నారు. ఆదివారం వెలువడిన ఫలితాలలో కాకతీయకు చెందిన విద్యార్థులు అనాస్ ఆలీ 1766 వ ర్యాంక్, ఎం. సంకేత్ 2398, జి, వేదాక్షర్ 2881, భవ్య శ్రీ 3310, యం. లోకేష్ 3671, ఎ వైష్ణవి 4172, జి రిషీక్ 5932, వి. నికేతన్ 6293 ర్యాంకులు సాధించగా వారిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు, ప్రిన్సిపాల్స్ సందిప్, రణదిష్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్యాం, కాకతీయ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి రోజు స్వామివారి కళ్యాణం





కొడిమ్యాల మే 11. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారి జయంతిని పురస్కరించుకొని అభిషేకం.హెూమం నిర్వహించారు.మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం డాక్టర్ లక్ష్మీనారాయణ.ఆండాలు కరీంనగర్ వాస్తవ్యులు స్వామివారికి సుమారుగా (7)కిలోలు వెండి శేషపడిగ స్వామివారి కల్యాణ సందర్భంగా బహుకరించారు.దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఉదుత వెంకన్న మాట్లాడుతూ గ్రామంలోని పాడిపంటలు పశువులు పిల్లలు పెద్దలు అందరూ చల్లగా ఉండాలని గ్రామంలో వర్షాలు బాగా పడాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమములో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## పుట్టుపంచెల హాజరై చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిక్షపతి

తెలంగాణ పత్రిక మే 11 మునిపల్లి మండలానికి చెందిన మైలారం మల్లేశం గౌడ్ గారి పిల్లల పుట్టుపంచెల కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

